


APTEL/26/A4813

# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త






సంపుటి : 01 సంచిక :95 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజిలు : 08, వెల రూ. 2రూ/ సోమవారం - 12 - అక్టోబర్ - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



2లో

### వైసీపీ మద్దతుదారులకు ఒకటే చెబుతున్నాం: పవన్ కళ్యాణ్

- రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పవన్ స్పష్టం
- వైసీపీ మద్దతుదారులు ఉన్న పంచాయతీలకు కూడా నిధులు కేటాయించామని వెల్లడి
- రూ.2,052 కోట్లతో 'అడవితల్లి బాట 2.0' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి
- గత వైసీపీ ప్రభుత్వం ప్రజాధనాన్ని పార్టీ రంగుల కోసం దుర్వినియోగం చేసిందని విమర్శ

# రాకోటలో 'మాటా-మంతి'.. గిరిజనుల సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారాలు

## చింత చెట్టు కింద కూర్చుని గిరిజనులతో పవన్ కళ్యాణ్ మమేకం

- ★ గిరిజన గూడెంలో చింతచెట్టు కింద కూర్చుని ప్రజలతో మమేకమైన పవన్ కళ్యాణ్
- ★ పాఠశాలలు, ఆసుపత్రుల కోసం సుమారు రూ. 5 కోట్ల నిధులు మంజూరు
- ★ 'అడవి తల్లి బాట 2.0'లో భాగంగా రూ. 2.29 కోట్లతో రహదారికి శంకుస్థాపన
- ★ గిరిజనుల సంప్రదాయ స్వాగతం మధ్య పర్యటన సాగించిన ఉప ముఖ్యమంత్రి



అమరావతి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం గిరిజన గూడెంలో పర్యటించి, అడవి బిడ్డలతో మమేకమయ్యారు. మారుమూల గ్రామానికి స్వయంగా వెళ్లి, చింతచెట్టు కింద రచ్చబండపై కూర్చుని వారి సమస్యలను ఓపికగా విన్నారు. అక్కడికక్కడే పరిష్కారాలు చూపుతూ, కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు ఆదేశాలు జారీ చేసి గిరిపుత్రుల్లో భరోసా నింపారు. పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గంలోని రాకోట గిరిశిఖర గ్రామంలో మిగతా 2 లో

### చెన్నైలో కొత్త మెట్రోకు పచ్చజెండా.. తొలి ప్రయాణం చేసిన ప్రధాని మోదీ, సీఎం విజయ్


2లో

- చెన్నై మెట్రో ఫేజ్ 2లో కీలకమైన పూనమల్లి-వడపళని మార్గం ప్రారంభం
- జెండా ఊపి రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ, సీఎం విజయ్
- కొత్త మెట్రో రైలులో కలిసి ప్రయాణించిన ఇరువురు నేతలు
- సుమారు రూ.4,900 కోట్ల వ్యయంతో 15 కిలోమీటర్ల మేర ఈ మార్గం నిర్మాణం
- పశ్చిమ శివార్ల నుంచి నగర కేంద్రానికి తగ్గనున్న ప్రయాణ సమయం

### తిరుమల శ్రీవారి దసరా బ్రహ్మోత్సవాల పూర్తి షెడ్యూల్ ఇదిగో!


2లో

- అధికమాసం రావడంతో ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు
- ఇటీవలే ముగిసిన సాలకట్ల బ్రహ్మోత్సవాలు
- అక్టోబరు 12 నుంచి 20 వరకు శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు
- అక్టోబరు 16న గరుడ వాహన సేవ, 20న చక్రస్నానం
- ధ్వజారోహణం, ధ్వజావరోహణం లేకుండా జరిగే ఉత్సవాలు


2లో

### ఇంద్రకీలాద్రిపై దసరా శోభ.. బాలాత్రిపుర సుందరిగా కనకదుర్గమ్మ

- ఇంద్రకీలాద్రిపై ఘనంగా ప్రారంభమైన దసరా శరన్నవరాత్రులు
- తొలిరోజు బాలాత్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ
- అమ్మవారి దర్శనానికి తెల్లవారుజాము నుంచే బారులు తీరిన భక్తులు
- పది రోజుల పాటు పది అలంకారాల్లో భక్తులకు కనువిందు చేయనున్న దుర్గమ్మ



2లో

### నిరసనలు ఆపొద్దు.. నేనున్నా.. యువతకు రాహుల్ గాంధీ పిలుపు

- రాజ్యాంగాన్ని కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తామని వెల్లడి
- అరెస్టులు చేసినా వెనక్కి తగ్గేది లేదని కేంద్రానికి సవాల్
- ఢిల్లీలో నిరసనకారుల అరెస్టుల నేపథ్యంలో ఘాటు వ్యాఖ్యలు

# అమ్మవారి ఆశీస్సులతో ఏపీ సుభిక్షంగా వర్ధిల్లాలి

## ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సీఎం చంద్రబాబు దసరా నవరాత్రుల శుభాకాంక్షలు

- అధర్మంపై ధర్మం గెలిచిన పండుగ దసరా అని వ్యాఖ్య
- ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్ష
- రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడి




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దసరా శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం (అక్టోబరు 11) ప్రారంభమవుతున్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆయన సోషల్ మీడియా మిగతా 2 లో

### ఓటు కోల్పోయిన వారిని తీసుకొస్తా..: రామచందర్‌రావుకు పొన్నం సవాల్

#### ఓటు కోల్పోయిన ఒక్కరినైనా చూపించగలరా..

- రాష్ట్రంలో 70 లక్షల ఓట్లు, హైదరాబాద్‌లో 40లక్షల ఓట్లు పోయాయి
- 'సర్' పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓట్లు తొలగించారు
- ఓటర్ల జాబితా సవరణ పేరుతో.. అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదు



హైదరాబాద్: ఓటు కోల్పోయిన ఒక్కరినైనా చూపించగలరా.. అంటూ తెలంగాణ భాజపా చీఫ్ రామచందర్‌రావు చేసిన మిగతా 2 లో


2లో

### ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో రాబోయే 8 నెలలు కీలకం

- ఈ 8 నెలల్లో ప్రతి కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలి
- సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- కొందామంటే విద్యుత్ లభించడం లేదు.. పొదుపుగా వాడుకోవాలి
- రాబోయే రోజుల్లో విద్యుత్ సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం ఉంది
- చేతికొచ్చిన పంటలను కాపాడేందుకు చర్యలు చేపట్టాలి
- పకడ్బందీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

## రేడియల్ రోడ్డు-2 టెండర్లు రద్దు చేయండి

# సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ

### తక్కువ కోట్ చేసిన వారిని తప్పించి, ఎక్కువ ధరకు పనులు అప్పగించారని విమర్శ

- ప్రాజెక్టులో భారీ అవకతవకలు జరిగాయని, ప్రభుత్వానికి రూ. 600 కోట్ల నష్టం వాటిల్లుతుందని ఆరోపణ
- టెండర్ల ప్రక్రియపై కాగ్ ఆడిట్, శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- రూ.3,296 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టులో కావాల్సిన కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారు



హైదరాబాద్: రాష్ట్రంలో చేపట్టిన రేడియల్ రోడ్డు-2 ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని, వాటిని తక్షణమే రద్దు చేసి సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. రూ.3,296 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టులో కావాల్సిన కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డులోని బుద్వేల్ నుంచి కొడంగల్ సమీపంలోని ఎన్‌హెచ్-167ఎన్ వరకు నిర్మించ తలపెట్టిన 81.15 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే పనులను ప్యాకేజీలుగా విభజించి, మిగతా 2 లో

### పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు.. కీలక ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ సర్కార్



2లో

- పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీవో జారీ
- ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కలిపి 50 శాతం మించకూడదని స్పష్టీకరణ
- మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వార్డు సభ్యుల స్థానాలకు రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు
- సుప్రీంకోర్టు 'ట్రిపుల్ టెస్ట్' ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేసిన సర్కార్
- డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులకు ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు

## ప్రాచీన కళలను ప్రోత్సహించాలి

-చిట్టూర్పులో కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల స్థాయి తాళం భజన, మురళీ కోలాటం పోటీలు

ప్రారంభించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



ఘంటసాల, శ్రీవార్త న్యూస్‌ప్రాచీన కళలను ప్రోత్సహించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం ఘంటసాల మండలం చిట్టూర్పులోని గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవాలయంలో కొడాలి పీఏసీఎస్ చైర్మన్ గుత్తికొండ వరప్రసాద్ ఆధ్వర్యంలో కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల స్థాయి తాళం భజన, మురళీ కోలాటం పోటీలు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే పోటీలను ప్రారంభించారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, నాటక అకాడమీ డైరెక్టర్ పైడిపాముల స్వప్న, డీసీ వైస్ చైర్మన్ పరిశే చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## రజకుల రామాలయం వద్ద దేవి శరన్నవరాత్రులు



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :మండల కేంద్రమైన ఘంటసాల సత్రవ సెంటర్ రజకుల రామాయణం వద్ద దేవి శరన్నవరాత్రులు భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ఏర్పాటు చేశారు. కమిటీ వారు మాట్లాడుతూ విజయవాడ వాస్తవ్యులు విగ్రహ దాత గళావల్లి వేణుగోపాల, రాజు ఉష దంపతులు కనకదుర్గ అమ్మవారి పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజలో భాగంగా అమ్మవారికి కుంకుమ పూజ అష్టోత్రం అభిషేకాలు నిర్వహించారు అర్చకులు సుధా శ్రీ రామాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.. శ్రీ రామాలయం భక్త బృందం ఆదిలాల దుర్గ భవాని, పోతర్లంక వెంకటేశ్వరరావు, పొతర్లంక శ్రీనివాసరావు, తూములూరి సీతారామయ్య, ఆదిలాల రాముడు ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడలా విజయదశమి వేడుకలు



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :విజయదశమి వేడుకలు మండల కేంద్రమైన ఘంటసాల తదితర గ్రామాలలో ఆదివారం ఘనంగా ఏర్పాటు చేశారు . మండల పరిధిలోని జోడిగూడెంలో వరసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ విగ్రహాన్ని దాత కొమ్ముకూరి నాగసాయి అందించగా కనకదుర్గమ్మ నాగమల్లేశ్వరి భజన భక్త సమాజం అధ్యక్షతన కనకదుర్గమ్మ అమ్మవారిని ప్రతిష్టించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు భక్తులకు, గ్రామస్తులకు అందజేశారు. అలాగే కొడాలి, శ్రీకాకుళంలో కనకదుర్గమ్మ విగ్రహాలను ప్రతిష్టించి విశేష పూజలు నిర్వహించారు.

## పేర్ని నానిపై మచిలీపట్నం టీడీపీ నేతల ఫైర్



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:మచిలీపట్నం అభివృద్ధిపై చర్చకు పేర్ని నాని సిద్ధమా అంటూ టీడీపీ నేతలు సవాల్ విసిరారు. అబద్ధాలతో కాలం నెట్టుకొస్తున్నారని మండిపడ్డారు.శనివారం టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన నేతలు గొర్రెపాటి గోపీచంద్, గోపు సత్యనారాయణ, పల్లపాటి సుబ్రహ్మణ్యం, కుంచె దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ,బందరు పోర్టు, హార్బర్, భారత్ సాల్ట్, కేంద్రీయ విద్యాలయం, వంతెనలు అభివృద్ధి చేసింది టీడీపీనే అని, మూడుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పేర్ని నాని ఏం చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. కొల్లు రవీంద్రపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## అన్ని మంత్రాలకు మూలశక్తి గాయత్రీ దేవి
## ఐదు ముఖాలతో దర్శనమిచ్చే అనంత శక్తి స్వరూపిణి

(ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు)





ఆంధ్రప్రదేశ్ శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి దసరా నవరాత్రులలో 2వ రోజు సోమవారం దేవి అవతారం శ్రీ గాయత్రీ దేవి. ఇంద్రకీలాద్రిని అనుసరించి అనేక చోట్ల అమ్మవారికి అవతారాలు నిర్వహిస్తున్నారు. గత 40 ఏళ్లనుండి ఇదేవిధంగాబంటుమిల్లిలో అమ్మవారి అవతారాలు నిర్వహించడం విశేషం.గాయత్రీ దేవి అవతారం విశిష్టత వేద స్వరూపం గాయత్రీ దేవి. అన్ని మంత్రాలకు మూల శక్తి ఈ మాత ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలు కలిగిన ఐదు ముఖాలతో, శంఖం, చక్రం, గద, అంకుశం ధరించి దర్శనమిస్తుంది. ఆది శంకరులు గాయత్రీ దేవిని అనంత శక్తి స్వరూపంగా ఆర్చించారు. ప్రాతఃకాలంలో గాయత్రీగాను, మధ్యాహ్న కాలంలో సావిత్రిగా, సాయం సంధ్యలో సరస్వతి గాను ఈమె ఉపాసకులతో ఆరాధనలు అందుకుంటుంది. ముఖంలో అగ్ని, శిరస్సులో బ్రహ్మ హృదయంలో విష్ణువు, శిఖపై రుద్రుడు కొలుఉంటారని పురాణాలు చెబుతున్నాయి. ఈమెను ధ్యానిస్తే అనంత మంత్ర శక్తి కలుగుతుంది. శ్రీ గాయత్రీ దేవి భక్తులకు జ్ఞానం, ముక్తి, ఐశ్వర్యం మరియూ సకల సుఖలను ప్రసాదించి కాపాడుతుందని పురాణాలు చెబుతున్నాయి.

# వాస్తవాలను పక్కదారి పట్టించడమే జగన్ రాజకీయ నీతి!

ఆర్థిక నేరాల కేసుల నుంచి తప్పించుకునేందుకు కాలయాపన చేస్తున్నారు.

ఈడీ విచారణకు రాజకీయ రంగు పులమడం సరికాదు

కేసుల విచారణ వేగవంతం చేసి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలి......మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి శ్రీ వార్త న్యూస్:వాస్తవాలను పక్కదారి పట్టించి, వాటిని రాజకీయంగా వాడుకోవడమే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ నీతి అని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ రాజకీయ వైఖరి, ఆయనపై ఉన్న కేసులు, దర్యాప్తు సంస్థల విచారణ, కోర్టు వ్యవహారాలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. వాస్తవాలను పక్కదారి పట్టించి రాజకీయంగా లబ్ధి పొందడమే జగన్ విధానమని, తనపై ఉన్న కేసుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఎదుటివారిపై నిందలు వేస్తున్నారని కొల్లు రవీంద్ర అన్నారు. గుడ్డ కాల్చి ఎదుటివారి మీద వేయడం, తనకు సంబంధించిన కేసుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు చేయడం జగన్ రాజకీయ పద్ధతిగా మారిందని విమర్శించారు. దాదాపు పదిహేను సంవత్సరాలుగా తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని సుమారు రూ.48 వేల కోట్ల అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఈ వ్యవహారాలపై 2011లో సీబీఐ విచారణ జరిపి కేసులు నమోదు చేసిందని, అప్పట్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని గుర్తుచేశారు. ఆ కేసుల్లో మనీ లాండరింగ్ జరిగిందని, కంపెనీల వాటాల విలువలను పెంచి, షెల్ కంపెనీలను సృష్టించి, వాటి ద్వారా వచ్చిన డబ్బును తన ఖాతాల్లోకి మళ్లించుకున్నారనేది ప్రధాన ఆరోపణ అని వివరించారు.

### వివేకా హత్య కేసును రాజకీయంగా వాడుకున్నారు :

తన సొంత బాబాయి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులోనూ జగన్ రాజకీయ నాటకాలు ఆడారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. హత్యను చంద్రబాబు నాయుడుకు ఆపాదించేలా అప్పట్లో 'నారాసుర రక్త చరిత్ర' అంటూ సాక్షి పత్రికలో కథనాలు ప్రచురించారని, చంద్రబాబు చేతిలో గొడ్డలి ఉన్నట్లుగా చూపిస్తూ రాజకీయ ప్రచారం చేశారని విమర్శించారు. వివేకానందరెడ్డి కుమార్తె, తన చెల్లెలు న్యాయపోరాటం చేసి సీబీఐ విచారణకు పట్టుబట్టడంతో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయని, ఆ పరిణామాలు తాడేపల్లి ప్యాలెస్ వైపు వేళ్లు చూపించాయన్నారు. ఇది వాస్తవం కాదా అని జగన్‌ను ప్రశ్నించారు. ఈడీ విచారణను వేగవంతం చేయాలన్న ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో జగన్ డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తూ కాలయాపన చేస్తున్నారని మంత్రి ఆరోపించారు. కోర్టులో నాలుగు వేలకు పైగా డిశ్చార్జ్ పిటిషన్లు వేసి, విచారణకు సంబంధించిన వాయిదాలకు హాజరుకాకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విచారణను వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటే దానికి కూడా రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

### అసత్యాల 'సాక్షి' :

అవినీతి సొమ్ముతో ఏర్పాటైన పత్రికగా అభివర్ణిస్తూ, పేరులో సాక్షి ఉన్నప్పటికీ అది అసత్యాలకు సాక్షిగా మారిందని వ్యాఖ్యానించారు. పది రూపాయల విలువైన షేరుకు రూ.350కు పైగా విలువ కట్టించి, షెల్ కంపెనీల ద్వారా పెట్టుబడులు పెట్టించి, ఆర్థిక లావాదేవీలను మళ్లించుకున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారాల నుంచి ఎవరూ తప్పించుకోలేరని అన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేంద్ర ఆర్థిక శాఖకు సంబంధించిన స్వతంత్ర దర్యాప్తు సంస్థ అని, రాష్ట్ర ప్రభుత్వానికి దాని విచారణతో సంబంధం లేదని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఈడీ విచారణను వేగవంతం చేయాలని తెలంగాణ హైకోర్టులో చర్యలు సాగుతున్న నేపథ్యంలో, దానికి రాజకీయ రంగు పులిమేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జగన్ రెడ్డి క్రిమినల్ మైండ్‌ను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. సీబీఐ కేసులు కోర్టులో ఉన్నంత మాత్రాన ఈడీ విచారణ చేయకూడదని చట్టంలో ఎక్కడా లేదని మంత్రి పేర్కొన్నారు. రెండు సంస్థల విచారణలు వేర్వేరని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. విచారణ నుంచి తప్పించుకోవాలని ప్రయత్నించినా సాధ్యం కాదని జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈడీ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ అని, దానిపై ఎవరి ప్రభావం ఉండదని అన్నారు. అలాంటి సంస్థ చేపట్టే విచారణను రాజకీయ కక్షసాధింపుగా చిత్రీకరిస్తూ సాక్షి పత్రికలో కార్టూన్లు, శీర్షికలు ప్రచురించడం ద్వారా ప్రజల్లో అపోహలు కల్పించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. విచారణ నుంచి తప్పించుకోవచ్చనే ఉద్దేశంతోనే మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు.

### ఆర్థిక నేరాలపై విచారణ వేగవంతం కావాలి :

ఆర్థిక నేరాలు సమాజానికి, దేశ ఆర్థిక వ్యవస్థకు క్యాన్సర్ వంటివని సుప్రీంకోర్టు చెప్పిందని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు. ఆర్థిక నేరాలు దేశ ఆర్థిక పరిస్థితులపై, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. డబ్బు ఉందనే కారణంతో అక్రమాలకు పాల్పడటం, కేసుల విచారణ జరగకుండా డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తూ కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. డబ్బుంటే కేసులను మాఫీ చేసుకోవచ్చా? డబ్బుంటే కేసులను సుదీర్ఘకాలం సాగదీయవచ్చా? అని ప్రశ్నించారు. కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా విచారణను ఆలస్యం చేసి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతో జగన్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వ్యక్తిగత హాజరు విషయంలో నిర్ణయం తీసుకునే అధికారం కోర్టులకు ఉందని మంత్రి తెలిపారు. వ్యక్తిగతంగా హాజరు కావాలా వద్దా అనే అంశం చట్టపరమైన వ్యవహారమని, దాని నుంచి మినహాయింపు కోరుతూ పిటిషన్ వేస్తే దానిపై నిర్ణయం తీసుకునేది హైకోర్టేనని అన్నారు. దీనికి ప్రభుత్వానికి ఏమి సంబంధమని ప్రశ్నించారు. ప్రతి అంశానికి సంబంధాలు కల్పిస్తూ తన స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజాక్షేత్రంలో ఉన్నామని చెప్పి విచారణల నుంచి తప్పించుకోవచ్చా? ప్రజాప్రతినిధులు తప్పులు చేస్తే కోర్టులకు హాజరుకావాల్సిన అవసరం లేదా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఐదేళ్లు ఉన్న సమయంలోనూ విచారణలకు హాజరుకాకుండా వ్యవహరించారని, ఇప్పుడు కూడా డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తూ వాయిదాలను తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు.

### తండ్రిని కూడా కేసుల్లో ఇరికించారు :

తన స్వార్థ ప్రయోజనాల కోసం తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని సైతం కేసుల్లో ఏ5గా చేర్చే పరిస్థితి తీసుకొచ్చారని కొల్లు రవీంద్ర విమర్శించారు. కొడుకుగా తండ్రికి గౌరవం పెంచాల్సిన వ్యక్తి, తనపై ఉన్న ఆర్థిక నేరాల ఆరోపణల నేపథ్యంలో తండ్రి పాత్ర కూడా ఉందనే ఆరోపణలు ఎదురయ్యే పరిస్థితిని కల్పించారని అన్నారు. ఈ పరిణామాలు చరిత్రలో నిలిచిపోతాయని వ్యాఖ్యానించారు. తండ్రి మరణించినప్పుడు ఆయన భౌతికకాయం పక్కనే కూర్చుని సంతకాలు సేకరించి జగన్ రెడ్డి స్వార్థ రాజకీయాలకు పాల్పడ్డాడని ఎద్దేవా చేశారు. తండ్రి అధికారంలో ఉన్న సమయంలో జరిగిన వ్యవహారాలకు సంబంధించి తండ్రి పేరును సైతం కేసుల్లోకి తీసుకువచ్చే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కన్నతండ్రికి విలువలు పెంచాల్సిన కొడుకు, ఆయన్నే కేసుల్లో ఇరికించే పరిస్థితికి కారణమయ్యారని అన్నారు. జగన్ రాజకీయ సంస్కృతి, నేర చరిత్రపై ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ ఘటన జరిగినా రెచ్చగొట్టే కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దాదాపు పదకొండు కేసులు ఉన్నాయని, విచారణలకు హాజరుకాకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. పదహారు నెలలపాటు జైలు జీవితం గడిపినా ఆయనలో ఎలాంటి మార్పు రాలేదని విమర్శించారు. ఇంకా నేరపూరిత ఆలోచనలతో యువతను తప్పుదోవ పట్టిస్తూ రాష్ట్రంలో వారిని సర్వనాశనం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 'రప్పా రప్పా' అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా కేసుల నుంచి ఎవరూ తప్పించుకోలేరని, విచారణను తాత్కాలికంగా ఆలస్యం చేయాలని ప్రయత్నించినా కోర్టులు ఈ అంశాలను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### దర్యాప్తు సంస్థలపై ఆరోపణలు చేయడం సరికాదు :

దర్యాప్తు సంస్థలపై ఆరోపణలు చేయడం రాజకీయ ఉన్మాదానికి నిదర్శనమని కొల్లు రవీంద్ర అన్నారు. గతంలో సుప్రీంకోర్టు కూడా ఈ కేసులకు సంబంధించి ప్రస్తావనలు చేసిందని పేర్కొన్నారు. జగన్ బెయిల్ పిటిషన్ సందర్భంగా ఈ కేసులో ఆర్థిక నేరాలకు సంబంధించిన అంశాలు ప్రస్తావనకు వచ్చాయని అన్నారు. తన ఆర్థిక వ్యవహారాల్లో ఎలాంటి అక్రమాలు జరిగాయనే విషయాలు సుప్రీంకోర్టులోనూ పలుసార్లు ప్రస్తావనకు రావడం అవమానకరమని వ్యాఖ్యానించారు. అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ సాక్షి పత్రికలో తప్పుడు కథనాలు ప్రచురిస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం దురదృష్టకరమని విమర్శించారు. ఈ వ్యవహారాన్ని కోర్టులు కూడా తీవ్రంగా పరిగణించాలన్నారు. పదిహేను సంవత్సరాలుగా కేసుల విచారణకు హాజరుకాకుండా తప్పించుకునే పరిస్థితులు కొనసాగితే న్యాయస్థానాలపై సామాన్యులకు నమ్మకం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. కేసుల విచారణను అత్యంత వేగంగా పూర్తి చేసి, వాటిలోని వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

### తప్పు చేసినవారు చట్టం నుంచి తప్పించుకోలేరు :

కేసుల్లోని ఆరోపణలు నిరూపితమైతే వాస్తవాలు బయటపడతాయనే భయంతోనే తప్పుడు కథనాలు ప్రచురిస్తూ కేంద్ర ప్రభుత్వంపై, కేంద్ర దర్యాప్తు సంస్థలపై, రాష్ట్రాలపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. ఇలాంటి ప్రయత్నాలను ప్రజలందరూ గమనించాలని కోరారు. నేరాలకు పాల్పడినవారు ఎప్పటికీ చట్టం నుంచి తప్పించుకోలేరని అన్నారు. విచారణలో కొంత ఆలస్యం కావచ్చేమో కానీ తప్పు చేసినవారు కచ్చితంగా శిక్షించబడతారని పేర్కొన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్‌మోహన్‌రెడ్డి చట్టం నుంచి తప్పించుకోలేరని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు.

## బాల త్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చిన ఉమాదేవి



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:ఎస్.ఎన్ గొల్లపాలెంలోని శ్రీ ఉమా సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.తొలిరోజున శ్రీ ఉమాదేవి అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో సుహాసినీలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మచిలీపట్నంలో ఘనంగా లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ జయంతి



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:నేతాజీ మిత్రమండలి ఆధ్వర్యంలో లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ జయంతి వేడుకలు మచిలీపట్నం గొడుగుపేటలోని వెంకటేశ్వర కాంప్లెక్స్, కూనపరెడ్డి ట్రస్ట్‌లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. జేపీ గొప్ప సామాజిక సేవకుడిగా, ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా నిలిచారని, చంబల్ లోయ బందిపోట్లలో పరివర్తన తీసుకువచ్చారని, ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమించి, 1977లో జనతా పార్టీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బురగడ్డ శ్రీనాధ్ తన సందేశంలో జేపీ ఆశయాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, బొడ్డు నాగరాజు, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, వెన్నా నాగ ఫణిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం . ..జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ






మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:ఈ నెల 12వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు.అలాగే అర్జీదారులు ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు.అలాగే అర్జీదారులు క్యూఆర్ కోడ్ ద్వారా కూడా స్పందన తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయికావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక



## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిత్య అన్నదాన సేవ ప్రారంభం

ఒక పూటకు రూ.3,000





మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు, మంత్రి కొల్లు రవీంద్ర ప్రోద్బలంతో మచిలీపట్నంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిత్య అన్నదాన సేవ కార్యక్రమాన్ని ఆగస్టు 24, 2026 నుండి ప్రారంభించారు.దేవదాయ - ధర్మదాయ శాఖ ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు, ధర్మకర్తల మండలి సారథ్యంలో,సహృదయులైన మచిలీపట్నం నగర ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దేసు నీరజ, ఈఓ సమ్మెట ఆంజనేయస్వామి,నిర్వాకలు తెలిపారు.భక్తులకు ఆకలి తీర్చే మహత్తర సంకల్పంతో శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో నిత్య అన్నదాన సేవ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఆలయానికి వచ్చే భక్తులకు కేవలం ప్రసాదం మాత్రమే కాకుండా, ఆకలితో ఉన్న వారికి ఆప్యాయతతో కూడిన ఒక పూట భోజనం అందించాలనే సంకల్పంతో ఈ సేవను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు.రోజు వ్యయం: రూ. 3,000వంట:50 మందికిఅన్నదానం: సుమారు 70 మందికి అందుతుంది.అన్నం పెట్టడం ఒక దానం మాత్రమే కాదు.. ఒకరి ఆకలి తీర్చడం, ఒక కుటుంబ ఆశీర్వాదం పొందడం, మన సంపదకు ఒక పవిత్రమైన అర్థం ఇవ్వడం" అని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ నిత్య అన్నదాన సేవలో భక్తులు తమ కుటుంబం పేరుతో ఒక రోజు అన్నదానం చేయవచ్చు, తమ ప్రియమైన వారి జ్ఞాపకార్థం చేయవచ్చు లేదా నిరంతర అన్నదానానికి తమ వంతు సహకారం అందించవచ్చు.మీరు ఇచ్చేది కేవలం విరాళం కాదు... ఒక పూట అన్నం, ఒక ఆశీర్వాదం, ఒక సేవా భాగస్వామ్యం అని ఆలయ కమిటీ తెలిపింది. భక్తులు తమ శక్తికి తగినంతగా ఈ సేవలో భాగస్వాములు కావాలని శ్రీ రామలింగేశ్వర స్వామి వారి సన్నిధి నుండి హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు.

## పేదల వైద్యానికి తొలి ప్రాధాన్యత

## 110మందికి రూ.49,33,168 ఆర్థిక సహాయం



అవనిగడ్డ అక్టోబర్ 11 శ్రీ వార్తపేదల వైద్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 110మందికి రూ.49,33,168 ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల వైద్యానికి పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తున్నారని తెలిపారు. తమ కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి సమర్పించే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కారం చేస్తున్న ముఖ్యమంత్రికి లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పాల్గొన్నారు

## బుజ్జి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

## బచ్చు నాగమల్లేశ్వరరావుకు నివాళులు



అవనిగడ్డ అక్టోబర్ 11 శ్రీ వార్త :మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకి అత్యంత సన్నిహితులు బంధువు అవనిగడ్డ మండలం,దక్షిణ చిరువోలులంక గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు కాంట్రాక్ట్ బచ్చు నాగమల్లేశ్వరరావు(బుజ్జి) పెద్దకర్మక సందర్భంగా ఆదివారం ఆయన స్వగృహం నందు బుజ్జి చిత్రపటానికి ఘన నివాళులర్పించి అర్పించిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు , అనంతరం బుజ్జి అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొని పాడే మోసిన సింహాద్రి రమేష్ బాబు ఈ కార్యక్రమంలో వైసిపి కృష్ణ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు,అవనిగడ్డ మాజీ జడ్పీటీసీ మరియు కృష్ణాజిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు చింతలపూడి లక్ష్మీనారాయణ(లచ్చి),వైసీపీ దక్షిణచిరువోలులంక గ్రామ కన్వీనర్ బచ్చు వెంకటరాయుడు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్ట నాయకులు కొండవీటి రామ్ ప్రసాద్ పాల్గొని నివాళు లర్పించారు...

## ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టిడిపి బీసీ నేతలు

## బీసీల రాజకీయ సాధికారతకు చంద్రబాబు పెద్దపీట



అవనిగడ్డ అక్టోబర్ 11 శ్రీ వార్త :బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయంపై అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీ సెల్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. 1987లో స్థానిక సంస్థల ఎన్నికల్లో తొలిసారిగా బీసీలకు 20% రిజర్వేషన్లు, 1995లో 34% రిజర్వేషన్లు కల్పించిన చరిత్ర టీడీపీదేనని గుర్తుచేశారు. గత వైసీపీ పాలనలో బీసీలకు 34% రిజర్వేషన్ల అంశాన్ని హైకోర్టు కొట్టివేస్తే, సుప్రీంకోర్టుకు వెళ్లకుండా వదిలేసి బీసీలకు కోలుకోలేని అన్యాయం చేశారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో 34% రిజర్వేషన్లు అమలు చేసి ఉంటే సుమారు 16,800 మంది బీసీలు ప్రజాప్రతినిధులుగా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మేయర్, జెడ్పీ ఛైర్మన్లు రాజకీయంగా ఎదిగేవారని, అటువంటి అవకాశాన్ని నీరుగారిచి వారి రాజకీయ ఎదుగుదలను దెబ్బతీశారని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో బడుగు బలహీన వర్గాలకు 34% రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 105, 1065లను జారీ చేస్తే, తాడేపల్లి పెత్తందారు జగన్ మోహన్ రెడ్డి డైరెక్షన్‌లో వైసీపీ నేత శివప్రసాదరెడ్డి పిటిషన్ వేసి అడ్డుకున్నారని విమర్శించారు. బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గానే చూస్తున్న వైసీపీకి భిన్నంగా, తెలుగుదేశం పార్టీ బీసీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. సుప్రీంకోర్టు వరకు వెళ్లి బీసీలకు న్యాయం చేసేందుకు టీడీపీ చిత్తశుద్ధితో కృషి చేసిందని, బీసీ మంత్రుల బృందం ఢిల్లీ వెళ్లి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో చర్చించడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. బీసీల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## మీడియాతో మాట్లాడుతున్న యువ న్యాయవాది గౌతమ్

### నియోజకవర్గంలో అక్రమ దందాలు చేసేవారికి నా చివరి హెచ్చరిక



అవనిగడ్డ అక్టోబర్ 11 శ్రీ వార్త : నియోజకవర్గంలో ఇకపై అక్రమ వ్యాపారాలు, మాఫియా కార్యకలాపాలు సాగనివ్వబోమని, అక్రమాలకు పాల్పడేవారు ఎవరైనా సరే, ఎంతటి వారైనా సరే, చట్టానికి ఎవరూ అతీతులు కారని గౌతమ్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూఅవనిగడ్డ నియోజకవర్గంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, మద్యం బెల్ట్ షాపులు, పేకాట శిబిరాలు, ఇసుక, బుసుక, మట్టి అక్రమ తవ్వకాలు, రవాణాలు, ప్రజలను దోచుకునే ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఇకపై స్వస్తి పలకాల్సిందేనని గౌతమ్ హెచ్చరించారు.తాను ఎప్పుడు ఎక్కడ తనిఖీ చేస్తానో, ఎప్పుడు ఏ అక్రమాన్ని బయటపెడతానో అక్రమార్కులకే తెలియదని, ప్రజల నుంచి మరియు తన టీమ్ నుంచి వచ్చే సమాచారం, క్షేత్రస్థాయిలో సేకరించే ఆధారాల ఆధారంగా అక్రమ కార్యకలాపాలను వెలుగులోకి తీసుకొస్తానని, అక్రమాలకు పాల్పడేవారిని సంబంధిత అధికారుల చేతే చట్టపరమైన చర్యలు తీసుకునేలా కార్యాచరణ ఉంటుందని గౌతమ్ అన్నారు. వాహన యజమానులకు, డ్రైవర్లకు ప్రత్యేక హెచ్చరికఅధిక డబ్బులు సంపాదించాలనే ఆశతో రేషన్ బియ్యం, ఇసుక, మట్టి మాఫియాలకు, పేకాట రాయుళ్లకు మీ వాహనాలను పంపవద్దని, అక్రమ కార్యకలాపాలలో మీ వాహనం పట్టుబడితే, సంబంధిత చట్టాల ప్రకారం పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకుంటారని, వాహనం విడుదల కావడానికి చట్టపరమైన ప్రక్రియను ఎదుర్కోవాల్సి ఉంటుందని, వాహన యజమానులుగా లేదా డ్రైవర్లుగా మీపై కూడా కేసులు పడే అవకాశాలు ఉన్నాయని, మీకు వచ్చే కొద్దిపాటి అదనపు ఆదాయం కోసం మీ విలువైన వాహనాలను, మీ కుటుంబ ఆర్థిక పరిస్థితిని ప్రమాదంలోకి నెట్టుకోవద్దని గౌతమ్ సూచించారు.ఏ చట్టవిరుద్ధ కార్యకలాపాన్నీ ఉపేక్షించేది లేదని, ఇది రాజకీయ కక్ష సాధింపు కాదని, ప్రజల ప్రయోజనాల కోసం, చట్టబద్ధమైన పాలన కోసం చేస్తున్న పోరాటమని, అక్రమాలకు పాల్పడేవారు ఏ పార్టీకి చెందిన వారైనా తప్పు చేసినట్లు ఆధారాలు ఉంటే ఉపేక్షించేది లేదని గౌతం హెచ్చరికలు జారీ చేశారు,

## మొక్కలు నాటుతున్న రెడ్ క్రాస్ సభ్యులు

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పర్యావరణాన్ని కాపాడుకుందాం



అవనిగడ్డ అక్టోబర్ 11 శ్రీ వార్త : హరిత ఆంధ్ర ధ్యేయంగా హరిత అవనిగడ్డ తో ప్రారంభించిన ఆదివారం మొక్కలు నాటుదాం అనే కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుచున్నది.మొక్కలు నాటే కార్యక్రమం లంకమ్మ మాన్యం రోడ్డు లో గల వంతెన వద్ద నిర్వహించి ఆ రోడ్డులో గతం లో నాటిన మొక్కలకు నీరు పోసికొన్ని మొక్కల చుట్టూ దట్టంగా అల్లుకు పోయిన తీగ మొక్కలను తొలగించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గరికిపాటి హరిప్రసాద్, కోశాధికారి అల్లంశెట్టి వెంకటేశ్వర రావు, అది రామ మోహన రావు, చీ.=.ా.ఖ. ప్రసాద్, తోట రామోజీ, భోగాది సుబ్రహ్మణ్యేశ్వర రావు తోపాటు పలువురు పాల్గొన్నారు పాల్గొన్నారు

## శక్తి రాక్షస పులి వేషాలలో విద్యార్థులు

## సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు

### ఎస్ వి ఎల్ ఓ ముందుగానే విజయదశమి వేడుకలు



అవనిగడ్డ అక్టోబర్ 11 శ్రీ వార్త : ఎస్ వి ఎల్ విద్యాసంస్థల్లో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం అధ్యాపకులు విద్యార్థులు ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు.దసరా ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మను మేళతాళాలతో, కోలాహలంగా కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు నివాసం నుంచి కళాశాల వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం విద్యార్థినులు బతుకమ్మ చుట్టూ సంప్రదాయబద్ధంగా కోలాటాలు ఆడి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు వివిధ దసరా వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అనంతరం కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. సంప్రదాయాలు, సంస్కృతి, పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు వారిలో ఐక్యత, సాంస్కృతిక విలువలను పెంపొందించే లక్ష్యంతో ఈ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమం కళాశాల ఆవరణలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిసింది. విద్యార్థులు, అధ్యాపకులు కలిసి దసరా పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీ దుట్టా ఉమామహేశ్వరరావు మరియు ఇంటర్ కాలేజీ ప్రిన్సిపల్ చీ. ఎ. నాగేశ్వరరావు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ =. బాబు రాజేంద్రప్రసాద్ ,అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



## బాధితున్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

## సైకం అర్జున్ రావు ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి



అవనిగడ్డ అక్టోబర్ 11 శ్రీ వార్త :కోడూరు మండలం,సాలెం పాలెం గ్రామానికి చెందిన సైకం అర్జున్ రావు వారి గ్రామంలో జరిగిన గొడవలో తలకి గాయం కాగా చికిత్స నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అర్జున్ రావు ని పరామర్శించి ఆస్పత్రి సూపర్డెంట్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు. పరామర్శించిన వారిలో అవనిగడ్డ మాజీ జెడ్పిటిసి మరియు కృష్ణాజిల్లా వైసిపి సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు చింతలపూడి లక్ష్మీనారాయణ(లచ్చి), వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండవీటి రాంప్రసాద్ ఉన్నారు

# బాల త్రిపుర సుందరీ దేవిగా రాజరాజేశ్వరి అమ్మవారు

హోమాలు నిర్వహిస్తున్న దంపతులు

కుంకుమ పూజ నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్ దంపతులు

న్యాయవాది దంపతులు

దివిసీమలో ఆధ్యాత్మిక శోభ వెలు విరిసింది

ఘనంగా ప్రారంభమైన శ్రీదేవి శరన్నవరాత్రులు





బాల త్రిపుర సుందరి

అవనిగడ్డ అక్టోబర్ 11 శ్రీ వార్త:దివిసీమలో శ్రీదేవి శరన్నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. దివిసీమకు పురాతన దేవాలయంగా పేరొందిన శ్రీ రాజరాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామి వారి దేవాలయంలో ఆలయ చైర్మన్ ఘంటసాల రాజమోహన్రావు దంపతులు ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో శరన్నవరాత్రులలో భాగంగా మొదటి రోజు అయిన ఆదివారం కలిసా పూజ చేసి రాజరాజేశ్వరి అమ్మవారిని బాల త్రిపుర సుందరీ దేవిగా అలంకరించారు. లంకమ్మ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బాల త్రిపుర సుందరి దేవిగా ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు యాస శీ లంకమ్మ కుమార్తె అల్లుడు దంపతులు అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని విశేషంగా అలంకరించారు. ఆరో వార్డులోని కంచి కామాక్షి అమ్మవారి ఆలయంలో కలిసా ప్రతిష్ట చేసి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించి అమ్మవారిని శ్రీ కంచి కామాక్షి దేవిగా అలంకరించి హోమాలు నిర్వహించారు. ఈ హోమాలలో కాశి వీర బసవశర్మ శివకుమారి. పాకలపాటి నాంచారయ్య శ్రీలక్ష్మి. కాశి సురేంద్ర కుమార్ ప్రమీల రాణి. కాశి వెంకట్ కోటేశ్వరరావు గాయత్రి దంపతులు హోమం నిర్వహించి అష్టోత్తర శతనామావళి అర్చనతో ఉదయం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని పులిగడ్డ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి కలశ ప్రతిష్ట చేసి బాల త్రిపుర సుందరీ దేవిగా అలంకరించి అష్టోత్తర శతనామావళి అర్చనతో పూజలు నిర్వహించి లలిత సహస్రనామ పారాయణం చేసి భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. మండల పరిధిలోని



మోదుమూడి. వేకనూరులో గల ఉభయ ముతేశ్వర స్వామి వారి ఆలయం. అవనిగడ్డ ఒకటో వార్డులో శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అమ్మవారి లను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి అమ్మవార్లను బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. మోదుమూడి లో అమ్మవారికి బచ్చు సుబ్రహ్మణ్యేశ్వర రావు దంపతులు నూతన వస్త్రాలను సమర్పించి అమ్మవారికి అభిషేకం సహస్రనామ అర్చనలు వేదమంత్రోచ్చారణ నడుమ నిర్వహించారు. ఉదయం సాయంత్రం ఆయా ఆలయాలకు మహిళా భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణ పూజలు నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చి మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాదాలను వితరణ చేశారు, రాజశేఖర్ స్వామి వారి దేవస్థానంలో భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు పర్యవేక్షించగా ఆయా ఆలయాల్లో ఆయా కమిటీ సభ్యులు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. గీతా మందిరంలోని రాజ్యలక్ష్మి అమ్మవారికి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆలయ ధర్మకర్త ఎర్రంశెట్టి శ్రీహరిబాబు దంపతులు ప్రముఖ న్యాయవాది సనక రఘురాం ప్రసాద్ దంపతులు నాగమల్లేశ్వరరావు దంపతులు అభిషేకాల్లో పాల్గొనగా అర్చక స్వాములు దివి నరసింహమూర్తి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి సహస్రనామాలతో కుంకుమ అర్చనలు సువర్ణ పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. చివరగా అర్చక స్వాములు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. మొత్తం మీద దివిసీమలో శరన్నత్రుల ఉత్సవాలలో భాగంగా ఆధ్యాత్మిక శోభ వెలువేరిసింది,

# రాఘవపూర్ పంచాయతీ కార్యదర్శి పై విచారణ చేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలు జారీ...!

**- విచారణ చేపట్టని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీ మాల- 2 నెలలైన విచారణ జరగలేదు? - పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పని చేయని ఉన్నత అధికారులపై ఎవరు చర్యలు తీసుకుంటారు?**

**- రాష్ట్ర ప్రభుత్వమా ? జిల్లా అధికార ప్రజాప్రతినిధులా జిల్లాలోని ప్రతిపక్షమా?జిల్లా ప్రజలా ?**

**- స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ**





ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 11 ప్రజాస్వామ్యంలో ప్రజలతో ఏర్పడిన ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుంది. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో అధికారుల పాత్ర ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం నుండి ఏ పథకాలు అయినా ప్రజలకు చేరాలంటే ప్రత్యేక నియమ నిబంధనలతో రూపొంది ప్రజాక్షేత్రంలోకి వెళ్తాయి. అప్పుడు ఆ సేవలు పథకాలు ప్రయోజనాలు పొందాలంటే ప్రభుత్వము ప్రభుత్వ అధికారులు చెప్పే నియమ నిబంధనలు పాటిస్తూ పొందుతారు. దేశంలో గాని రాష్ట్రంలో గాని వివిధ రకాల చట్టాలు , జీవోలు , సర్కులర్లు రూల్స్ అందరికీ సమానంగా వర్తించేలాగా ఉంటాయి. వీటికి ఎవరూ అతీతులు కాదు సామాన్యులు ఎవరైనా రూల్స్ పాటించాలని అధికారులు చెబుతారు. మరి అధికారులే చట్టాలను , జీవోలను , రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోతే ఎలా ? అలాంటి సంఘటనే పెద్దపల్లి జిల్లాలో వెలుగులోకి వచ్చింది. పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి జె.భాను ప్రసాద్ తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 సెక్షన్ 43 (8) ప్రకారం గ్రామ పంచాయతీలో స్థానికంగా నివసిస్తూ విధులు నిర్వర్తించాలి. కానీ తాను రాఘవపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా నియామకమైన తర్వాత తేదీ 5 మార్చి 2026 నుండి 10 జూలై 2026 వరకు ఏ ఒక్క రోజు ఏ ఒక్క నెల అయిన రాఘవాపూర్ గ్రామంలో నివసిస్తూ విధులు నిర్వహించలేదని ప్రస్తుతం జూలై ఆగస్టు సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో కూడా పంచాయతీ కార్యదర్శి జె.భాను ప్రసాద్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనే నివసిస్తున్నారని తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 43(8) ప్రకారం, పంచాయతీ కార్యదర్శులు తమ విధులు నిర్వర్తించే పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీలోనే నివసిస్తూ విధులు నిర్వహించాలని స్పష్టమైన సూచనలు , మార్గదర్శకాలు ఉన్నాయి. అంతే కాకుండ తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం, పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీలోనే నివసిస్తూ విధులు నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి జారీ చేసిన మెమో నెం:ూ1/32/2020, తేదీ: 05-02-2020. చట్టపరమైన చర్యలు తీసుకోవలని సోషల్ వర్కర్, స.హ. చట్టం కార్యకర్త బొబ్బిలి సత్యనారాయణ తేదీ 10 జూలై 2026 రోజున కమిషనర్ ఆఫ్ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ తెలంగాణ హైదరాబాద్ కి ఫిర్యాదు చేయడంతో అధికారులు మెమో.నెం.సిపిఆర్ఆర్ఇ/డి3/2026 , ఖఫ్వఃు:31.07.2026. అను లేఖను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు , జిల్లా పంచాయతీ అధికారి కి పంపించారు. అట్టి లేఖలో రాఘవపూర్ పంచాయతీ కార్యదర్శి జె. భానుప్రసాద్ పై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అట్టి లేఖ పంపించి 2 నెలలైన ఇప్పటి వరకు రాఘవపూర్ పంచాయతీ కార్యదర్శి పై ఎలాంటి విచారణ చేయలేదు. ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

## రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశాలపై నిర్లక్ష్యం ప్రజావాణి ఫిర్యాదులపై కాలయాపన అలసత్వం

బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయిలో , మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో అధికారుల పై రాష్ట్రస్థాయిలో , జిల్లా స్థాయిలో , ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులపై రాష్ట్రస్థాయి ఆదేశాలపై విచారణ చేయకపోవడం కాలయాపన చేయడం , ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించడం కేవలం ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు పై లేఖలు మాత్రమే బదిలీ అవడం సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కాకపోవడం. జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి క్షేత్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి.ఇప్పుడే కాదు తాను గతంలోను ప్రస్తుతం ప్రజావాణిలో , రాష్ట్రస్థాయిలో ఇచ్చిన ఫిర్యాదులపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాలయాపనే పనిగా పెట్టుకున్నారని అధికారులపై చర్యలు తీసుకోవడం లేదన్నారు.

విచారణ నోటీస్ లేకుండానే విచారణలో పాల్గొన్న రాఘవపూర్ సర్పంచ్ భర్త తాడిశెట్టి శ్రీకాంత్

తేదీ 18 ఫిబ్రవరి 2026 రోజున ఉదయం 11:30 నిమిషాలకు రాఘవపూర్ గ్రామపంచాయతీలో జరిగిన విచారణలో పాల్గొనడం. విచారణ పూర్తయ్యే వరకు ఉండడం విచారణలో మాట్లాడడం విచారణకు హాజరైనట్టుగా సంతకం చేయడం. తేదీ 25 సెప్టెంబర్ 2025 రోజున కమిషనర్ ఆఫ్ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ తెలంగాణకు బొబ్బిలి సత్యనారాయణ చేసిన ఫిర్యాదు పై అధికారుల ఆదేశాలపై పెద్దపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి బండి దేవకిదేవి విచారణ జరపటానికి పెద్దపెల్లి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ ద్వారా నోటీసు పంపడానికి టైం లేదు విచారణకు రావాలంటున్నారు పెద్దపల్లి డిఎల్పిఓ దేవకి దేవి మేడం అని అంటూ జూనియర్ అసిస్టెంట్ ద్వారా ఫోన్ కాల్ చేయించడంపై తేదీ 18 ఫిబ్రవరి 2026 రోజున జరిగిన విచారణలో ఎలాంటి నోటీసు లేకుండానే రాఘవపూర్ సర్పంచ్ తాడిశెట్టి చామంతి భర్త తాడిశెట్టి శ్రీకాంత్ విచారణలో పాల్గొనడంపై తేదీ 10 జూలై 2026 రోజున కమిషనర్ ఆఫ్ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ తెలంగాణకు చేసిన ఫిర్యాదు పై సమగ్ర పరిశీలన చేసి నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని మెమో నెం.:4002701. సిపిఆర్ అండ్ ఆర్ఈ.బి1.ఇఎస్ఎస్ టీ.2026, తేదీ 31.07.2026 అను లేఖను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ , పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారికి హపంపించడం జరిగింది. అట్టి లేఖలో బొబ్బిలి సత్యనారాయణ చేసిన ఫిర్యాదులోని అంశాలపై పరిశీలన చేసి రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## పెద్దపల్లి జిల్లాలో సామాన్యులు అధికారులపై ఫిర్యాదులు చేస్తే చర్యలు ఎందుకు తీసుకోరు ?

స.హ. చట్టం కార్యకర్త సోషల్ వర్క్ బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో సామాన్యులు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులపై ఫిర్యాదులు ఇస్తే ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కాలయాపనే పనిగా పెట్టుకున్నారని నెలలు గడిచినా సంవత్సరాలు గడిచిన పరిష్కారం కావడం లేదని తాను చేసిన ఫిర్యాదు పై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చి 2 నెలలైన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీ మాల ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అదే పెద్దపల్లి జిల్లాలో వివిధ శాఖల్లో చిన్న ఉద్యోగులపై పై అధికారులు ఫిర్యాదులు ఇవ్వగానే వెంటనే స్పందించి చిన్న ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేస్తాడు అదే పెద్దపల్లి జిల్లాలో సామాన్యులు , ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేస్తున్నారు.

## ప్రభుత్వ నిబంధనలను పాటించని అధికారులను ప్రశ్నించే ఫిర్యాదులు వస్తే కలెక్టర్ టేబుల్ పైనేనా విచారణకు ఆదేశాలు జారీ కావా ?

పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికారులపై ప్రజావాణిలో కానీ రాష్ట్ర స్థాయిలో గాని ఇచ్చే ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరగడానికి కాలయాపనే జరుగుతుందని అట్టి ఫిర్యాదులను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ వద్దనే టేబుల్ పైనే ఉంటున్నాయని వాటిని విచారణ జరపటానికి ఆదేశాలను జారీ చేయడానికి కాలయాపనే జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి ఫిర్యాదుదారుల నుండి విమర్శలు వస్తున్నాయి ?. చట్టం ముందు అందరు సమానమేనని ప్రజలు కట్టే పన్నులతోనే ప్రభుత్వ నిర్వహణ జరుగుతుందని అధికారులకు జీతాలు వస్తున్నాయని

## అధికార ప్రజా ప్రతినిధులు చెప్పగానే విచారణలు చర్యలు ?

జిల్లా వ్యాప్తంగా సామాన్య ప్రజల నుండి పలు ఫిర్యాదులు పలు సమస్యలు ఉన్నతాధికారులకు ప్రజావాణిలో విన్నవించుకున్న ఎలాంటి చర్యలు జరగడం లేదని రాజకీయ నాయకులు అధికార ప్రజా ప్రతినిధులు చెప్పగానే చర్యలు జరుగుతున్నాయని పెద్దపల్లి జిల్లా ప్రజల నుండి ఆరోపణలు , విమర్శలు వస్తూనే ఉన్నాయి. చట్టానికి ఎవరు అతీతులు కాదని , ప్రభుత్వ నిబంధనలు అందరికీ సమానమేనని ఇప్పటికైన ఉన్నతాధికారులు గుర్తించి ఫిర్యాదులపై పారదర్శకంగా వ్యవహరించాలని గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ నుండి దేశ ప్రధాన మంత్రి వరకు ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు యజమానులని ప్రజా ప్రతినిధులు , అధికారులు సేవకులని ప్రజల చేత ఓటుతో ఏర్పడ్డది ప్రజాస్వామ్యం . ప్రజలు కట్టే ప్రత్యక్ష పరోక్ష పన్నులతోనే ప్రభుత్వ నిర్వహణ ప్రభుత్వ అధికారుల జీతభత్యాలు అనే విషయాన్ని విస్మరించరాదని ప్రజలు ఓటు వేయకుంటే ప్రభుత్వం ఏర్పడుతుందా ? ప్రజలు ప్రత్యక్ష పరోక్ష పన్నులు కట్టకుంటే వేల లక్షల కోట్ల ఆర్థిక బడ్జెట్ ఏర్పడుతుందా ? ప్రభుత్వ పాలన జరుగుతుందా ? అలాంటి ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై అధికారులు పారదర్శకంగా పనిచేయకుంటే ఎలా ? ప్రభుత్వ అధికారి ప్రభుత్వం నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని పక్షపాతంగా వ్యవహరించకూడదని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి



పలమనేరు అక్టోబర్ 11 (ఃృ)పలమనేరు పట్టణంలోని రంగాపురంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన దుర్గా మాతను ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారికి ఆయన పూజలు నిర్వహించి వేడుకోగా నిర్వహకులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందించి సన్మానించారు.మొట్టమొదటిసారి అమ్మవారిని ఏర్పాటు చేసి అత్యంత వైభవంగా ఉత్సవాలను నిర్వహిస్తున్న రంగాపురం ప్రాంతవాసులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కూటం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పుంగనూరు ఎమ్మెల్యే,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



పలమనేరు అక్టోబర్ 11:వైఎస్ఆర్సిపి పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ పుంగనూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా వైఎస్ఆర్సిపి కార్యకర్తల ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైయస్సార్సీపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చెంగారెడ్డి మాట్లాడుతూ.... పెద్దిరెడ్డి అంటే ఒక బ్రాండ్ అంబాసిడర్ ఆయన నేతృత్వంలో ఈ సారి పలమనేరు మున్సిపాలిటీ విజయం సాధిస్తామని అలాగే ఆదివారం మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలులో కేక్ కట్ చేసి చికెన్ బిర్యాని అన్నదానంగా చేయడం జరిగింది.అలాగే భారీ బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చెంగారెడ్డి, హేమంత్ రెడ్డి, మురళీకృష్ణ, వీరభద్ర, శ్యాంసుందర్, ఎస్టీ నాగరాజు, ప్రహల్లాద, కమల్ బై, శ్యామ్, రవి, బాగా రెడ్డి, కిషోర్, ఫయాజ్,సోమ చంద్రారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నరేష్, ప్రసాద్ రెడ్డి, ముజ్జు, గోవింద్ రెడ్డి, కొండారెడ్డి, హేమంత్, హరీష్ , రామకృష్ణ, అప్జల్, అక్బర్, ఖాదర్, మహేష్, బద్రునిషా, పుష్ప, ప్రకాష్, సేటు, వేలు, మనోజ్ రెడ్డి, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బీసీ నాయకులు కృతజ్ఞతలు



పలమనేరు అక్టోబర్ 11 రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నందుకు రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక కృతజ్ఞతలు పలమనేరు పట్టణంలోని వన్నికుల క్షత్రియ బీసీ భవనంలో జరిగిన బీసీ ఆత్మీయ సమావేశంలో సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసల రవి మాట్లాడుతూ...సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, నిన్న జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, తెలుగుదేశం ప్రభుత్వానికి రాష్ట్ర బీసీ సమాజం తరపున ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేస్తున్నామని అన్నారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీలకు పెద్దపీట వేసింది. స్వర్గీయ నందమూరి తారక రామారావు 1983లోనే స్థానిక సంస్థల్లో బీసీలకు తొలిసారిగా 25 శాతం రిజర్వేషన్ కల్పించారు. దాని ఫలితంగానే బీసీలు రాజ్యాంగబద్ధమైన పదవుల్లో గౌరవంగా కొనసాగుతున్నారు.ఆయన వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1995లో ఆ రిజర్వేషన్ ను 34 శాతంకి పెంచారు. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దానిని 24 శాతం కి తగ్గించడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా బీసీలు సుమారు 16,800 పదవులను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలుగుదేశం హయాంలో బీసీల సంక్షేమానికి 3 కార్పొరేషన్లు 13 ఫెడరేషన్ల ద్వారా ప్రతి ఏటా క్యాలెండర్ ప్రకారం రుణాలు అందించారు. ముఖ్యంగా అత్యంత వెనుకబడిన సంచార జాతుల కోసం 2016లో జీవో నెం.17 ద్వారా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా 90 శాతం సబ్సిడీతో 36 వేల కుటుంబాలకు రుణాలు ఇచ్చిన ఘనత చంద్రబాబు గారిదే.కానీ వైసీపీ ప్రభుత్వం 13 ఫెడరేషన్లను 56 కార్పొరేషన్లుగా విభజించి, ఒక్కరికి కూడా ఒక్క రూపాయి రుణం ఇవ్వలేదని గుర్తు చేశారు.కావున ఈ 34 శాతం రిజర్వేషన్ అంశాన్ని ప్రతి బీసీకి తెలియజేయడానికి, బీసీల ఐక్యతను చాటడానికి ఈ నెల 14వ తేదీ బుధవారం, చిత్తూరు - వేలూరు రోడ్డులోని బీసీ భవనంలో చిత్తూరు శాసనసభ్యుల గురుజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో 10 వేల మందితో భారీ బీసీ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుండి బీసీలందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని రాబోయే ఎన్నికల్లో బీసీలంతా ఏకమై తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటామని తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వెంకటాచలం, సురేష్, శేఖర్, బాలకృష్ణ, షణ్ముగం, లాలు ప్రసాద్, గంగాధర్, వినోద్, మధు, జగన్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక
కొత్త ఆలోచన.. కొత్త వార్త
సోమవారం - 12 - అక్టోబర్ - 2026

# ఉసిరితో కలిపి..



చలికాలం మొదలైంది. వాతావరణంలో మార్పులతో వైరల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, ఆహారం, ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉన్నది. ముఖ్యంగా, సీజనల్ పండ్లతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అందిపుచ్చుకోవడం మంచిది. చలికాలంలో ఉసిరికాయలు ఎక్కువగా దొరుకుతాయి. కాలానుగుణంగా కాసే ఉసిరితో ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా ప్రయోజనం కలుగుతుంది. ఇక ఒంట్లో వేడిని పెంచడంలో మిరియాలు ముందుంటాయి. ఈ రెండిటినీ కలిపి తీసుకోవడం ద్వారా.. పలు అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. ఉసిరిలో విటమిన్ ఎ, సి, ఇతోపాటు ఐరన్, క్యాల్షియం, ఫైబర్, వివిధ రకాల యాంటి ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. మిరియాల్లోనూ విటమిన్ ఎ, కె, ఇ, బి1, బి2, బి5, బి6, కాపర్, మాంగనీస్, ఐరన్, క్యాల్షియం, పొటాషియం, సెలీనియం, జింక్, క్రోమియం వంటి క్రియాశీల సమ్మేళనాలు అనేకం ఉంటాయి. ఈ రెండూ కలిస్తే.. శక్తిమంతమైన ఔషధం తయారవుతుంది. చలికాలంలో ఎదురయ్యే సాధారణ సమస్య.. జలుబు. దీనికి ఉసిరి, మిరియాలకు మించిన ఇంటి ఔషధం లేదు. ఈ రెండిటినీ కలిపి తీసుకుంటే.. సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఉసిరిలోని విటమిన్ సి.. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరాన్ని సమతుల్యం చేస్తుంది. మిరియాలు శరీరానికి అంతర్గతంగా వెచ్చదనాన్ని అందిస్తాయి. శ్లేష్మం పేరుకుపోకుండా నివారిస్తాయి. ఉసిరి, మిరియాలలో యాంటి బ్యాక్టీరియల్, యాంటి వైరల్ లక్షణాలు పుష్కలం. చలికాలం ఇన్ఫెక్షన్లను దూరం చేయడంలో ఇవి ముందుంటాయి. శ్వాసకోశ వ్యవస్థను శుభ్రం చేయడంతోపాటు వివిధ రకాల ఫ్లూ జ్వరాల నుంచి రక్షణ కల్పిస్తాయి. ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. దీనిని శరీరం పూర్తిగా శోషించుకోవడానికి, మిరియాలలోని పైపెరిన్ సాయపడుతుంది. చర్మం, జుట్టు ఆరోగ్యంలో ఉసిరి కీలకంగా ఉంటుంది. దాన్ని మిరియాలతో కలిపి తీసుకుంటే.. ఆయా ప్రయోజనాలు రెట్టింపవుతాయి. వీటిలోని విటమిన్ సి.. కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. అది చర్మం ముడతలు పడకుండా కాపాడుతుంది. వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తుంది. జుట్టుకు కావాల్సిన పోషణ అంది.. బలంగా తయారవుతుంది. ఈ రెండిటినీ కలిపి తినడం వల్ల శరీరంలో తెల్ల రక్త కణాలతోపాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణవ్యవస్థ, కాలేయం ఆరోగ్యానికి ఉసిరి, మిరియాలు రెండూ భరోసా ఇస్తాయి. శరీరంలోని విష పదార్థాలను బయటికి పంపడంలో సాయపడతాయి. జీర్ణక్రియనూ మెరుగుపరుస్తాయి.

# రోజూ అసలు వాకింగ్ ఎంత సేపు చేయాలి..? ఎన్ని క్యాలరీలు ఖర్చవుతాయి..?



పూర్వం ఒకప్పుడు ప్రజలు రోజూ శారీరక శ్రమ చేసేవారు. గంటల తరబడి ఏదో ఒక పనిచేస్తూనే ఉండేవారు. కనుకనే వారు ఎక్కువ కాలం పాటు ఎలాంటి రోగాలు రాకుండా ఆరోగ్యంగా జీవించగలిగేవారు. కానీ ప్రస్తుతం అధిక శాతం మంది గంటల తరబడి కూర్చుని పనిచేసే ఉద్యోగాల్లోనే ఉంటున్నారు. శారీరక శ్రమ పూర్తిగా తగ్గింది. చాలా మంది అసలు రోజూ కనీసం వ్యాయామం కూడా చేయడం లేదు. దీని వల్ల అనేక రోగాలు వస్తున్నాయి. అయితే ఆరోగ్యంగా ఉండేందుకు సరైన ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో రోజూ వ్యాయామం చేయడం కూడా అంతే అవసరమని వైద్యులు చెబుతున్నారు. రోజూ వ్యాయామం చేయడం వల్ల అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు. అయితే రోజూ కఠినమైన వ్యాయామాలను చేయాల్సిన అవసరం లేదు. వాకింగ్ చేసినా చాలు, అనేక లాభాలు కలుగుతాయని వారు సూచిస్తున్నారు. వాకింగ్‌ను రోజువారి దినచర్యలో భాగం చేసుకోవాలని అంటున్నారు.

## వాకింగ్ వల్ల కలిగే లాభాలు..

వాకింగ్ చేయడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడి బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి వాకింగ్ ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్స్ రాకుండా చూసుకోవచ్చు. కొలెస్ట్రాల్ స్థాయిలు సైతం నియంత్రణలో ఉంటాయి. వాకింగ్ చేయడం వల్ల శరీరం క్యాలరీలను సులభంగా ఖర్చు చేస్తుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. వాకింగ్ వల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. షుగర్ లెవల్స్‌ను ఎల్లప్పుడూ నియంత్రణలో ఉంచుకోవచ్చు. వాకింగ్ చేస్తే ఎముకలు, కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. శారీరక దృఢత్వం లభిస్తుంది. దేహం దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. మానసిక ఆరోగ్యానికి కూడా వాకింగ్ మేలు చేస్తుంది. వాకింగ్ వల్ల మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది.

ఎంత సేపు చేయాలి..?

ఇక వాకింగ్ చేయడం వల్ల లాభాలు కలుగుతాయని అందరికీ తెలుసు. కానీ రోజూ ఎన్ని నిమిషాల పాటు వాకింగ్ చేయాలని చాలా మంది సందేహాలు వ్యక్తం చేస్తుంటారు. ఇందుకు ఫిట్ నెస్ నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారంటే.. అమెరికన్ హార్ట్ అసోసియేషన్, అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం ప్రతి మనిషికి వారానికి కనీసం 150 నిమిషాల వ్యాయామం అవసరం. అంటే వారంలో కనీసం 5 రోజుల పాటు రోజుకు 30 నిమిషాల పాటు అయినా సరే వ్యాయామం చేయాల్సి ఉంటుందన్నమాట. దీని వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు. కనుక వాకింగ్ కూడా ఇలా చేస్తే సరిపోతుంది. రోజుకు 30 నిమిషాల పాటు వాకింగ్ చేయాలి. వారంలో అలా 5 రోజుల పాటు చేస్తే చాలు, దీంతో వారానికి 150 నిమిషాల కోటా పూర్తవుతుంది. ఇలా వాకింగ్ చేస్తున్నా ఆరోగ్యంగా ఉండవచ్చు. అయితే సమయం ఉందని భావించే వారు రోజుకు కనీసం 60 నిమిషాల పాటు వాకింగ్ చేస్తే ఇంకా ఎంతో మేలు జరుగుతుందని ఫిట్ నెస్ నిపుణులు చెబుతున్నారు.

ఎన్ని క్యాలరీలు ఖర్చవుతాయి..?

ఇక వాకింగ్‌ను మొదలు పెట్టేవారు ముందుగా రోజుకు 10 నిమిషాలపాటు వాకింగ్ చేయాలి. శరీరం అలవాటు పడే కొద్దీ సమయాన్ని పెంచుతూ పోవాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తుంటే రోజుకు 60 నిమిషాల పాటు వాకింగ్‌ను చాలా సులభంగా చేయవచ్చు. ఒక మోస్తరు వేగంతో వాకింగ్ చేస్తే గంటకు సుమారుగా 200 క్యాలరీల వరకు ఖర్చు చేయవచ్చు. అదే సాధారణ వేగంతో వాకింగ్ చేస్తే గంటకు సుమారుగా 150 క్యాలరీల వరకు ఖర్చు చేయవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో వాకింగ్ చేస్తే ఇంకా ఎక్కువ క్యాలరీలను ఖర్చు చేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ విధంగా రోజూ వాకింగ్ చేయడం వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు.

# మీ కిడ్నీలు ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ ఆహారాలను తప్పనిసరిగా తినాల్సిందే..!



మన శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కిడ్నీలు మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. దీంతో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోకుండా ఉంటాయి. ఆరోగ్యంగా ఉంటాము. అయితే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, దీర్ఘకాలిక వ్యాధులు, వాడే మందులు వంటి కారణాల వల్ల మన కిడ్నీల పనితీరు మందగిస్తుంది. దీంతో వ్యర్థాలను కిడ్నీలు సరిగ్గా బయటకు పంపలేకపోతాయి. దీని వల్ల దీర్ఘకాలంలో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇవి అనేక వ్యాధులను కలగజేస్తాయి. అందువల్ల కిడ్నీలను మనం ఆరోగ్యంగా ఉంచుకోవాలి. కిడ్నీలు ఎప్పటికప్పుడు వ్యర్థాలను బయటకు పంపిస్తూ శుభ్రంగా ఉండాలి. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీని వల్ల ఇతర వ్యాధులు రాకుండా కూడా అడ్డుకోవచ్చు.

## బీట్ రూట్, నిమ్మరసం..

మనం బీట్‌రూట్‌ను అప్పుడప్పుడు తింటుంటాం. కానీ బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో కచ్చితంగా భాగం చేసుకోవాలి. బీట్ రూట్‌లో పొటాషియం, నైట్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీలను శుభ్రం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ ఒక కప్పు బీట్ రూట్ ముక్కలను తింటుండాలి. లేదా ఒక కప్పు బీట్ రూట్ జ్యూస్‌ను అయినా తాగవచ్చు. దీని వల్ల కిడ్నీల ఆరోగ్యం మెరుగు పడుతుంది. కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి నిమ్మరసం కూడా ఎంతగానో పనిచేస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది కిడ్నీలను శుభ్రం చేస్తుంది. కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా రక్షిస్తుంది. కిడ్నీల పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. అదేవిధంగా అల్లం రసం కూడా ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల కిడ్నీలు క్లీన్ అవడమే కాదు, జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. బరువు తగ్గేందుకు కూడా అల్లం రసం పనిచేస్తుంది.

## కొబ్బరినీళ్లు, యాపిల్ సైడర్ వెనిగర్..

కొబ్బరినీళ్లను రోజూ తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల శిరోజాలు, చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిడ్నీ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. కిడ్నీలు శుభ్రంగా మారుతాయి. కొబ్బరినీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్స్ కిడ్నీలను సురక్షితంగా ఉంచుతాయి. అయితే వీటిని రోజుకు 1 గ్లాస్ కు మించి తాగకూడదు. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగుతుంటే కిడ్నీలు క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఇది ఎంతగానో పనిచేస్తుంది. షుగర్, కొలెస్ట్రాల్ స్థాయిలను సైతం అదుపులో ఉంచుతుంది. ఇక కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచేందుకు గాను పలు పండ్లు కూడా సహాయం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, చెర్రీలు, యాపిల్స్, క్రాన్ బెర్రీలు, ద్రాక్ష, పైనాపిల్ వంటి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

## ఈ ఆహారాలు కూడా అవసరమే..

అరటి పండ్లు, నారింజ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల కిడ్నీలు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కాలిఫ్లవర్, క్యాబేజీ, ఎరుపు రంగు క్యాప్సికం, ముల్లంగి వంటి కూరగాయలను తింటున్నా కూడా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కోడిగుడ్డు తెల్ల సొన, స్కిన్ లెస్ చికెన్, చేపలు, ఆలివ్ ఆయిల్, వెల్లుల్లి, ఉల్లిపాయలు వంటి ఆహారాలను కూడా తీసుకోవచ్చు. అయితే కిడ్నీలు ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేందుకు గాను ఆహారంలో ఉప్పు తీసుకోవడం తగ్గించాలి. సోడియం తక్కువగా ఉండే ఆహారాలను తినాలి. మద్యం సేవించడం, పొగ తాగడం మానేయాలి. ఆకుకూరలు, కూరగాయలను, పండ్లను తినేందుకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. అలాగే రోజూ నీళ్లను తగిన మోతాదులో తాగాలి. ఇలా ఆహారపు అలవాట్లను పాటిస్తుంటే కిడ్నీలు శుభ్రంగా ఆరోగ్యంగా ఉంటాయి.

# వేసవి హీట్‌కు స్మార్ట్ ట్రీట్.. సమ్మర్ స్పెషల్ గాడ్జెట్స్!



వేసవిలో వేడి ఎంత పెరిగినా, మిమ్మల్ని కూల్‌గా, కంఫర్ట్‌గా ఉంచే, బెస్ట్ హెల్పర్స్.. ఈ సమ్మర్ స్పెషల్ గాడ్జెట్స్!

## అరచేత్తో ఐస్ గోలా!

వేసవిలో చల్లచల్లగా ఐస్ గోలా తినాలని అనిపిస్తుందా? కానీ హైజీన్ గురించి ఆలోచించి వెనక్కి తగ్గుతున్నారా? అయితే ఇక టెన్షన్ అవసరం లేదు. ఎందుకంటే, మీ కళ్ల ముందే స్వచ్ఛమైన 'గోలా'ను తయారుచేసి ఇస్తుంది ఈ ఐస్ గోలా మేకర్! పైగా దీనికి కరెంట్‌తో పనిలేదు. ఎందుకంటే ఇది చేత్తో తిప్పే మాన్యువల్ మ్యాజిక్ మెషిన్. ఇందులో ఉన్న తుప్పుపట్టని షార్ప్ బ్లేడ్లు క్షణాల్లో గట్టి ఐస్ గడ్డలను 'మంచు పొడి'గా మార్చేస్తాయి. దీనితో పాటు 3 బౌల్స్, 6 రీయూజబుల్ స్టిక్స్, ఒక గ్లాస్ కూడా వస్తాయి. ఇంట్లో ఉన్న ఐస్ ముక్కలు వేయడం, హ్యాండిల్ తిప్పడం, మీ ఫేవరెట్ ఫ్లేవర్ వేసుకోవడం.. అంతే, హోమ్ మేడ్ ఐస్ గోలా రెడీ! ధర రూ. 460 మాత్రమే.

## పోర్టబుల్ వాటర్ కంటైనర్

పిక్నిక్‌లో 'నీళ్లు ఎక్కడ?' అన్న ప్రశ్నకు స్టయిల్‌గా సమాధానం చెప్పండి. బ్యాగ్‌లో నుంచి ఈ పోర్టబుల్ డ్రింక్ స్టోరేజ్‌ను తెరిచి, ఒకేసారి క్షణంలో పదిమందికి పైగా నీళ్లను అందించండి. ఎందుకంటే, ఇది మామూలు కంటైనర్ కాదు, ఎక్కడికైనా ఈజీగా తీసుకెళ్లి, వెంటనే వాడుకునే స్మార్ట్ డ్రింక్ స్టోరేజ్! వాడనప్పుడు సైలెంట్‌గా మడుచుకుని బ్యాగ్‌లో కూర్చుంటుంది. కానీ ఓపెన్ చేస్తే ఒక్కసారిగా 5.5 లీటర్ల 'డ్రింక్ స్టేషన్' గా మారిపోతుంది! జ్యూస్, నీళ్లు లేదా కూల్ డ్రింక్స్ నింపి ట్యాప్ ద్వారా సులభంగా సర్వ్ చేసుకోవచ్చు. లైట్‌వెయిట్ కాబట్టి మోసుకెళ్లడం ఈజీ. ధర రూ. 599 మాత్రమే!

## చల్లగా.. వేడిగా.. ఒక్క బౌల్‌లోనే!

పార్టీలు, గెట్ టుగెదర్స్ లేదా ఇంట్లో స్పెషల్ సర్వింగ్ కోసం మీ ఫుడ్ ఎక్కువసేపు అదే టెంపరేచర్‌లో ఉండాలని అనుకుంటున్నారా? అయితే ఈ డిప్ చిల్లర్ బౌల్ మీకు పర్ఫెక్ట్ చాయిస్! ఇది మామూలు గిన్నె కాదు, మీ ఫుడ్‌ను చల్లగా లేదా వేడిగా ఎక్కువసేపు అలాగే ఉంచే స్మార్ట్ సర్వింగ్ సొల్యూషన్. దీనిలో డబుల్ వాల్ ఇన్సులేషన్ ఉంటుంది. చల్లని వంటకాలకు బౌల్‌లో నీళ్లు నింపి ఫ్రీజ్ చేస్తే, సాల్సా, ఐస్‌క్రీమ్, డ్రింక్స్ లాంటి వాటిని ఎక్కువసేపు చల్లగా ఉంచుతుంది. అలాగే వేడి నీళ్లు పోస్తే, నూడుల్స్, సూప్, పాస్తా లాంటి వేడి వంటకాలు కూడా ఎక్కువసేపు వేడిగా ఉంటాయి. ఫుడ్ గ్రేడ్ స్టెయిన్లెస్ స్టీల్‌తో తయారైన ఈ బౌల్ స్ట్రాంగ్‌గా ఉంటుంది. ధర రూ. 1,200 మాత్రమే!

# శరీరంలో రక్త సరఫరా సరిగ్గా లేకపోతే కనిపించే లక్షణాలు ఇవే.. ఈ ఆహారాలను తినాలి..!



మన శరీరంలో అన్ని భాగాలకు, కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా రవాణా అయ్యేందుకు గాను రక్త సరఫరా వ్యవస్థ నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటుంది. రక్త సరఫరా సరిగ్గా ఉంటేనే అన్ని భాగాలకు పోషకాలు, ఆక్సిజన్ లభిస్తాయి. దీంతో మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే కొన్ని రకాల కారణాల వల్ల కొందరిలో రక్త సరఫరా సరిగ్గా ఉండదు. దీంతో పలు వ్యాధులు వస్తుంటాయి. పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ అనే వ్యాధి ఉన్నవారిలో, డయాబెటిస్ ఉన్నా, అధికంగా బరువు ఉన్నవారిలో, పొగ తాగేవారిలో, డీప్ వీన్ థ్రాంబోసిస్ (డీవీటీ) అనే సమస్య ఉన్నవారిలో, క్రానిక్ వీనస్ ఇన్‌సఫిషియెన్సీ (సీవీఐ) అనే సమస్య ఉన్నవారిలో రక్త సరఫరా సరిగ్గా ఉండదు. అలాగే నిత్యం గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేసేవారు, బీపీ, కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారిలో కూడా రక్త సరఫరా సక్రమంగా ఉండదు.

## రక్త సరిగ్గా లేకపోతే కనిపించే లక్షణాలు..

రక్త సరఫరా సరిగ్గా లేకపోతే మన శరీరం పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. చేతులు, పాదాల్లో స్పర్శ లేనట్లు అనిపిస్తుంది. కొన్ని సార్లు ఆయా భాగాల్లో సూదులతో గుచ్చినట్లు కూడా అనిపిస్తుంది. పాదాలు, మడమలు వాపులకు గురవుతాయి. వేలితో నొక్కితే సొట్ట పడుతుంది. తరచూ కండరాల నొప్పులు ఉంటాయి. ముఖ్యంగా రాత్రి పూట కాలి పిక్కలు తరచూ పట్టుకుపోతుంటాయి. రక్త సరఫరా సక్రమంగా లేనివారి శరీరం మొత్తం పాలిపోయినట్లు కనిపిస్తుంది. కళ ఉండదు. గాయాలు, పుండ్లు నెమ్మదిగా మానుతాయి. తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. జుట్టు రాలిపోతుంది. కాళ్లు, చేతులపై ఉండే వెంట్రుకలు కూడా బాగా రాలిపోతుంటాయి. ఇవన్నీ శరీరంలో రక్త సరఫరా సక్రమంగా జరగడం లేదని తెలియజేసే లక్షణాలు.

## ప్రాణాంతకం కావచ్చు..

శరీరంలో రక్త సరఫరా సక్రమంగా సరిగ్గా ఉండకపోతే దీర్ఘకాలంలో పలు అనారోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడే ప్రమాదం ఉంటుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ వస్తుంది. సాధారణంగా దీన్ని కనిపెట్టలేరు. కానీ పైన తెలిపిన లక్షణాలు కనిపిస్తే మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. ఏదైనా సమస్య ఉన్నట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. రక్త సరఫరా సక్రమంగా లేని వారికి డాక్టర్లు మందులను సూచిస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అలాగే రోజూ తప్పనిసరిగా 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. నిద్రపోవాలి. రోజుకు తగినంత మోతాదులో నీళ్లను కూడా తాగాల్సి ఉంటుంది. అలాగే ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. దీని వల్ల ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.

## ఈ ఆహారాలను తినాలి..

రక్త సరఫరా సక్రమంగా లేని వారు కచ్చితమైన డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. దీంతో ప్రాణాంతక పరిస్థితులు రాకుండా నివారించవచ్చు. ముఖ్యంగా బీట్ రూట్, పాలకూర, చేపలు, వాల్ నట్స్, అవిసె గింజలు వంటి ఆహారాలను తింటుండాలి. వీటిల్లో అనేక సమ్మేళనాలతోపాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. అలాగే ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉండే స్ట్రాబెర్రీలు, క్రాన్ బెర్రీలు, రాస్ప్ బెర్రీలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. సిట్రస్ జాతికి చెందిన నిమ్మ, నారింజ వంటి పండ్లు కూడా మేలు చేస్తాయి. డార్క్ చాక్లెట్, వెల్లుల్లి, క్యాప్సికం, పసుపు వంటి ఆహారాలను తింటున్నా కూడా సమస్య తగ్గుతుంది. ఇలా రక్త సరఫరాను మెరుగు పరుచుకుని గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# ఏయే రకాల కూరగాయల జ్యూస్‌లను తాగితే ఎలాంటి లాభాలు కలుగుతాయో తెలుసా..?

మనం రోజూ ఆహారంలో భాగంగా అనేక రకాల కూరగాయలను లేదా ఆకుకూరలను కూరలుగా చేసుకుని తింటుంటాం. ఇందులో భాగంగానే అనేక రకాల కూరగాయలు మనకు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా తమకు నచ్చిన లేదా అందుబాటులో ఉన్న కూరగాయలు లేదా ఆకుకూరలనే తరచూ తింటుంటారు. అయితే కూరగాయలను పచ్చిగా కూడా తినవచ్చు. కూరగా చేసి తినడం కన్నా కొన్ని రకాల కూరగాయలను పచ్చిగా తింటేనే మనకు ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయి. అయితే కూరగాయలను నేరుగా అలా పచ్చిగానే తినేకంటే వాటిని జ్యూస్‌లా తయారుచేసి తాగితే ఇంకా ఎక్కువ ఫలితం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. కూరగాయలను పచ్చిగా తినడం కొందరికి కష్టమవుతుంది. అలాంటి వారు వాటితో జ్యూస్ తయారు చేస్తే చాలా సులభంగా తాగవచ్చు. ఇక ఒక్కో రకమైన కూరగాయల జ్యూస్‌ను తాగడం వల్ల మనకు భిన్న రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.



## టమాటాలు, క్యారెట్లు..

మనకు సంవత్సరం పొడవునా అందుబాటులో ఉండే కూరగాయల్లో టమాటాలు ఒకటి. టమాటాలను నేరుగా అలాగే పచ్చిగా తినవచ్చు. కానీ జ్యూస్ చేసుకుని తాగితే ఎంతో రుచిగా ఉంటుంది. రోజూ చాలా సులభంగా తాగవచ్చు. టమాటా జ్యూస్‌ను రోజూ తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరానికి ఐరన్ లభిస్తుంది. రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. టమాటాల్లో ఉండే విటమిన్ ఎ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. టమాటా జ్యూస్‌ను తాగడం వల్ల శిరోజాలు, చర్మం ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకలు దృఢంగా మారుతాయి. షుగర్, కొలెస్ట్రాల్, బీపీ తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అలాగే క్యారెట్ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల కూడా మనకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ జ్యూస్ వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. అధిక బరువు సులభంగా తగ్గవచ్చు. జీర్ణ సమస్యలు ఉండవు. కొలెస్ట్రాల్, బీపీ నియంత్రణలో ఉంటాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది.

## పాలకూర, క్యాబేజీ..

పాలకూర జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. హైబీపీ ఉన్నవారు ఈ జ్యూస్‌ను రోజూ తాగుతుంటే ఎంతో ఫలితం ఉంటుంది. దీని వల్ల చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకలకు బలం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది.



అలాగే రక్తహీనత తగ్గుతుంది. అలాగే రోజూ క్యాబేజీ జ్యూస్‌ను కూడా సేవించవచ్చు. దీని వల్ల మన శరీరానికి అనేక పోషకాలు లభిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ తొలగించబడతాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. గుండె పోటు, క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. చర్మం సురక్షితంగా ఉంటుంది. అధిక బరువు సులభంగా తగ్గుతారు. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది.

## కొత్తిమీర, బీట్ రూట్..

చిలగడ దుంపలను రోజూ నేరుగా తినవచ్చు. జ్యూస్‌గా తయారు చేసి కూడా తాగవచ్చు. ఈ జ్యూస్‌ను తాగితే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. అధిక బరువును తగ్గించుకోవచ్చు. కంటి చూపు మెరుగు పడుతుంది. బీపీ, కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. జీర్ణ శక్తి మెరుగు పడుతుంది. అల్సర్లు ఉన్నవారికి ఔషధంగా పనిచేస్తుంది. అలాగే రోజూ కొత్తిమీర జ్యూస్‌ను కూడా తాగవచ్చు. ఇది రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్యాన్సర్ కణాలు వృద్ధి చెందకుండా చేస్తుంది. గుండె సురక్షితంగా ఉంటుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. అలాగే బీట్ రూట్ జ్యూస్‌ను కూడా రోజూ సేవిస్తుండవచ్చు. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. లివర్, కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. ఇలా ఆయా రకాల కూరగాయల జ్యూస్‌లను రోజూ తాగుతుంటే భిన్న రకాల లాభాలను పొందవచ్చు. అయితే రోజూ ఏదైనా ఒక జ్యూస్‌ను మాత్రమే తాగాలి. ఉదయం పరగడుపున తాగితే ఎక్కువ ఫలితం ఉంటుంది. ఒక కప్పు మోతాదులో ఏ జ్యూస్‌ను అయినా సరే తాగవచ్చు.

# ఆఫ్రికా తీరంలో పెను విషాదం.. పడవ ప్రమాదంలో 109 మంది మృతి

ఆఫ్రికా తీరంలో వలసదారులతో వెళుతున్న పడవ బోల్తా

ప్రమాదంలో 15 మంది చిన్నారులతో సహా 109 మంది మరణం

మరో 116 మంది ఆచూకీ గల్లంతు, కొనసాగుతున్న గాలింపు చర్యలు

జిబౌటి నుంచి యెమెన్‌కు వెళుతుండగా జరిగిన ఘోర దుర్ఘటన

80 మందిని అధికారులు కాపాడగా, సహాయక చర్యలు చేపట్టిన ఐఓఎం



ఆఫ్రికా తీరంలో పెను విషాదం చోటుచేసుకుంది. మెరుగైన భవిష్యత్తు కోసం వలస వెళుతున్న వారి జీవితాలు సముద్రంలో కలిసిపోయాయి. సుమారు 350 మందితో ప్రయాణిస్తున్న ఒక పడవ బోల్తా పడిన ఘటనలో 109 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 15 మంది చిన్నారులు కూడా ఉన్నారు. మరో 116 మందికి పైగా గల్లంతయ్యారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) ఆదివారం ప్రకటించింది. వివరాల్లోకి వెళితే, అక్టోబర్ 8-9 మధ్య రాత్రి సమయంలో జిబౌటి నుంచి యెమెన్‌కు వలసదారులతో ఈ పడవ బయలుదేరింది. జిబౌటిలోని ఒబాక్ పోర్ట్ పట్టణానికి ఉత్తరాన ఉన్న గుహెరే సమీపంలోకి రాగానే పడవ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 109 మృతదేహాలను వెలికితీశారు. వీరిలో 52 మంది పురుషులు, 42 మంది మహిళలు, 15 మంది చిన్నారులు (తొమ్మిది మంది బాలికలు, ఆరుగురు బాలురు) ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రమాదం నుంచి 80 మందికి పైగా ప్రాణాలతో బయటపడగా, వారందరూ ఇథియోపియా జాతీయులని ఐఓఎం తెలిపింది. వీరిలో 64 మందికి ఒబాక్‌లోని తమ మైగ్రెంట్ రెస్పాన్స్ సెంటర్‌లో ఆశ్రయం కల్పించి, అవసరమైన సహాయం అందిస్తున్నట్లు పేర్కొంది. జిబౌటియన్ అధికారులు గల్లంతైన వారి కోసం గాలింపు మరియు సహాయక చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. పడవ మునిగిపోవడానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై జిబౌటిలోని ఐఓఎం చీఫ్ ఆఫ్ మిషన్ అలెగ్జాండర్ కోయిసాక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఇది హృదయ విదారకమైన ప్రాణ నష్టం. గల్ఫ్ దేశాలకు చేరుకోవాలనే ఆశతో వేలాది మంది వలస జీవులు ప్రయాణించే ఈ మార్గంలో ఉన్న ప్రమాదాలకు ఈ ఘటన అద్దం పడుతోంది" అని ఆయన అన్నారు. ఐఓఎం మిస్సింగ్ మైగ్రెంట్స్ ప్రాజెక్ట్ ప్రకారం, 2025లోనే ఈ మార్గంలో 900 మందికి పైగా వలసదారులు మరణించడం లేదా గల్లంతవడం గమనార్హం.

# ఎ.ఐ అవకాశాలు.. ఆందోళనలు..



దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా అనేక కీలకాంశాలు తెరమీదకు వచ్చాయి. భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలే ప్రశ్నార్థకంగా మారాయి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ (ఫౌండేషన్ మోడల్) కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశం చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే నిలబడిపోయాం. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, అన్ని అంశాలకు అమెరికా వైపు చూసే నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో చర్యలు తీసుకోవడం అనుమానమే! అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఇప్పటి వరకు అటువంటి ప్రకటన ఏదీ కేంద్ర ప్రభుత్వం నుండి వెలువడకపోవడమే ఈ అనుమానానికి కారణం. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే! ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడతాయట! ఒక వార్తా సంస్థకు ఇచ్చిన 'ప్రత్యేక' ఇంటర్వ్యూలో 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఈ మాటలు ఎలా ఉన్నప్పటికీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తుండగా, మన దేశంలో మోడీ సర్కారు ఈ రంగ అభివృద్ధి కోసం ఎంత ఖర్చు చేయనుందన్న విషయంలో ఇప్పటి వరకు స్పష్టత లేదు. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను అందరితో చర్చించి పారదర్శకంగా రూపొందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. అదే విధంగా దేశంలో ఉన్న యువశక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి.

# యెమెన్ విషయంలో జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు: పాకిస్థాన్‌కు ఇరాన్ వార్నింగ్



సౌదీ అరేబియా, టర్కీలతో కలిసి పాకిస్థాన్ ఏర్పాటు చేసిన రక్షణ ఒప్పందం కార్యాచరణలోకి రావడంపై ఇరాన్ తీవ్ర స్వరంతో స్పందించింది. యెమెన్ విషయంలో జోక్యం చేసుకుంటే ప్రాంతంపై తీవ్ర దుష్ప్రభావాలు ఉంటాయని హెచ్చరించింది. ముఖ్యంగా, అమెరికాతో చర్చల విషయంలో మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ ఈ కూటమిలో చేరడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇరాన్ ఇంటర్నేషనల్ కథనం ప్రకారం, సౌదీ మౌలిక సదుపాయాలపై హౌతీల క్షిపణి, డ్రోన్ దాడులు పెరగడంతో, ఈ త్రైపాక్షిక ఒప్పందం అక్టోబర్ 5 నుంచి కార్యాచరణ దశలోకి ప్రవేశించింది. సౌదీ అరేబియాకు మద్దతుగా టర్కీ, పాకిస్థాన్ చర్యలు ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో, వేలాది మంది పాకిస్థాన్ సైనికులను సౌదీకి పంపవచ్చునే వార్తలపై ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ స్పందించారు. "మేము కూడా ఈ వార్తను విన్నాం. అది నిజం కాదని ఆశిస్తున్నాం. యెమెన్ విషయంలో ఏ దేశం జోక్యం చేసుకున్నా ప్రాంతంలో అవాంఛనీయ పరిణామాలు తప్పవు" అని ఆయన స్పష్టం చేశారు. అయితే, టర్కీ కంటే పాకిస్థాన్‌పైనే ఇరాన్ తన విమర్శలను ఎక్కువగా కేంద్రీకరించింది. టెహ్రాన్, వాషింగ్టన్ మధ్య మధ్యవర్తిగా ఇస్లామాబాద్ పోషిస్తున్న ప్రముఖ పాత్రే ఇందుకు కారణం. ఇరాన్ పార్లమెంట్ సభ్యుడు అహ్మద్ నదేరి మాట్లాడుతూ, "యెమెన్ ప్రజలకు వ్యతిరేకంగా జరుగుతున్న యుద్ధంలో సౌదీ పక్షాన పాకిస్థాన్ చేరడం.. ఆ దేశం ఇకపై మధ్యవర్తిగా కాకుండా, ప్రాంతీయ జోక్యదారుగా మారిందని చూపిస్తోంది" అని సోషల్ మీడియాలో వ్యాఖ్యానించారు. మరోవైపు, ఇరాన్‌లోని పలువురు చట్టసభ సభ్యులు ఈ ఒప్పందాన్ని ఓ కాగితపు ఒప్పందంగా కొట్టిపారేశారు. పార్లమెంట్ జాతీయ భద్రత కమిటీ సభ్యుడు ఇబ్రహీం రెజాయీ సౌదీని ఉద్దేశిస్తూ ఘాటుగా విమర్శించారు. "ఏళ్ల తరబడి అమెరికాను ఏకపక్షంగా వాడుకున్నా రాని భద్రత, ఇప్పుడు టర్కీ, పాకిస్థాన్‌లతో చేసుకున్న కాగితపు ఒప్పందం వల్ల వస్తుందా? అనేది సౌదీలు తెలుసుకోవాలి. భద్రత కోసం ఇతరులను వేడుకోవాల్సిన దుస్థితి రాకుండా మీ విధానాలను సరిదిద్దుకోండి" అని ఆయన హితవు పలికారు. ఇరాన్ ప్రభుత్వ మీడియా కూడా ఈ కూటమిని తీవ్రంగా విమర్శిస్తోంది. "యెమెన్ ప్రజలకు వ్యతిరేకంగా సౌదీ యుద్ధంలో టర్కీ, పాకిస్థాన్ చేరాయి" అని తస్నిమ్ న్యూస్ పేర్కొనగా, "ఇది మక్కా కూటమా లేక యెమెన్‌లోని అణగారిన ప్రజలకు వ్యతిరేకంగా ఏర్పడిన కూటమా?" అని నూర్ న్యూస్ ప్రశ్నించింది. ఈ పరిణామం పశ్చిమాసియాలో ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింత పెంచింది.

# గాలి నుంచి నీరు!

నీరు. సకల జీవరాశులకు ప్రాణాధారం. అలాంటి నీటి లభ్యత ప్రపంచవ్యాప్తంగా నానాటికీ ప్రమాదకర స్థాయికి పడిపోతోంది. ముఖ్యంగా స్వచ్ఛమైన తాగునీటికి దేశాలన్నీ కటకటలాడే రోజు ఎంతో దూరంలో లేదని పలు సర్వేలు ఘోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అత్యంత స్వచ్ఛమైన నీటిని నేరుగా గాలి నుంచే సులువుగా తయారు చేసుకునే టెక్నాలజీని నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ ఒమర్ యాగీ అభివృద్ధి చేశారు. భారీ ప్లాంట్లు, పరికరాల అవసరం లేకపోవడం దీని ప్రత్యేకత. ఇందుకోసం కేవలం ఒక షిప్పింగ్ కంటైనర్ పరిమాణంలో ఉండే యంత్రాన్ని యాగీ రూపొందించారు. ఒక్కో యంత్రం సాయంతో రోజుకు కనీసం 1,000 లీటర్ల నీటిని నేరుగా గాలి నుంచే ఒడిసిపట్టవచ్చు! అంతేకాదు, అత్యంత పొడి వాతావరణంతో కూడిన ఎడారి ప్రాంతాల్లో కూడా ఈ పరిజ్ఞానం భేషుగ్గా పని చేస్తున్నట్టు తేలింది! దీన్ని ప్రపంచపు దాహార్తిని తీర్చగల కీలక పరిణామంగా భావిస్తున్నారు.

రెటిక్యులర్ కెమిస్ట్రీతో...

గాలి నుంచి నీటిని సేకరించడంపై చేసిన పరిశోధనలకు ప్రొఫెసర్ యాగీకి 2025లో రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. కాలిఫోరి?నయాకు చెందిన ఆయన సొంత డీప్‌టెక్ కంపెనీ అటోకో గాలి నుంచి నీటిని సేకరించే టెక్నాలజీపై చాలాకాలంగా పరిశోధనలు చేస్తోంది. ఎడారుల వంటి అత్యంత పొడి వాతావరణంలో కూడా గాలి నుంచి అతి సులువుగా నీటిని తయారు చేయగల పారిశ్రామిక యంత్రాన్ని అటోకో తాజాగా రూపొందించింది. రెటిక్యులర్ కెమిస్ట్రీగా పిలిచే సాంకేతికత సాయంతో ఈ అద్భుతాన్ని సాధించింది. ఇందుకోసం అత్యంత శక్తిమంతమైన మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ (ఎంఓఎఫ్)లను రూపొందించింది. నానో టెక్నాలజీ సాయంతో రూపొందిన ఈ ఎంఓఎఫ్‌లను ఒకరకంగా నీటిని పీల్చుకునే స్పాంజీలతో పోల్చవచ్చు. కాకపోతే ఇవి అత్యాధునిక అణు స్పాంజీలన్నమాట. గాలిలోని తేమను, కనిపించని వాయువులను ఇవి శోషించుకుంటాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంప్రదాయిక అట్మ?మస్ఫియరిక్ వాటర్ జనరేటర్ల (ఏడబ్ల్యూజీ) ద్వారా గాలి నుంచి నీటిని సేకరించే ప్రక్రియ అత్యంత వ్యయ ప్రయాసలతో కూడినది. అందులో గాలిలోని తేమను నీటి బిందువులుగా మార్చే శీతలీకరణ స్థాయిని రాబట్టేందుకు సమీప వాతావరణం మొత్తాన్నీ కూలింగ్ ప్రక్రియ సాయంతో చల్లబరచాల్సి ఉంటుంది. ఇందుకోసం ఆ యంత్రాలు భారీగా విద్యుత్‌ను వాడుకుంటాయి. కానీ ఎంఓఎఫ్‌లకు ఇలాంటివేమీ అవసరముండవు. అధిశోషణంగా పిలిచే సహజ ప్రక్రియ ద్వారా గాలిలోని నీటి అణువులను అవి నేరుగా ఆకర్షిస్తాయి. గాలిని బలవంతంగా చల్లబరిచే అవసరం లేకుండా గాలిలోని నీటి అణువులను ఎంఓఎఫ్‌లు నేరుగా తమకేసి ఆకర్షించుకుంటాయి.



మరోలా చెప్పాలంటే అవి రసాయనిక అయస్కాంతాల్లా పని చేస్తాయి. దాంతో నీటి అణువులు వాటి ఉపరితలాలపైకి వచ్చి అతుక్కుపోతాయి. యాగీ సరికొత్త రెటిక్యులర్ కెమిస్ట్రీ టెక్నాలజీకి మొత్తానికీ ఇదే అత్యంత కీలకం. అలా అతుక్కున్న నీటి అణువులను కొద్దిపాటి వేడి సాయంతో వాటిని ఎప్పుడు కావలిస్తే అప్పుడు కంటైనర్‌లోకి ఒడిసిపట్టుకోవచ్చు. అలా ఎలాంటి కాలుష్యమూ లేని అత్యంత స్వచ్ఛమైన నీరు సమకూరుతుంది. అంతేకాదు, ఈ ప్రక్రియంతా భారీ యంత్రాల బాదరబందీ లేకుండా అత్యంత సులువుగా, సహజంగా జరిగిపోతుంది. పైగా సూర్యుని నుంచి వచ్చే వేడి సాయంతోనే పని పూర్తవుతుంది. కనుక విద్యుత్కేంద్రాలు, భారీ పైపుల వంటివాటి అవసరమే ఉండదు! నీటికొరత ఉన్న ప్రాంతాల్లో షిప్పింగ్ కంటైనర్ పరిమాణంలో ఉండే ఎంఓఎఫ్ యంత్రం బిగించుకుంటే చాలన్నమాట.

ఎడారి నేలల్లోనూ...

సాంప్రదాయిక పద్ధతుల్లో గాలి నుంచి నీటిని తయారు చేయాలంటే తేమ శాతం కనీసం 45కు మించి ఉండాల్సిందే. లేదంటే అవి చేతులెత్తేస్తాయి. కనుక ఎడారుల వంటి అత్యంత పొడి ప్రదేశాలకు అవి పనికిరావు. కానీ గాల్లో తేమ 20 శాతం కంటే తక్కువగా ఉన్నా యాగీ టెక్నాలజీ భేషుగ్గా పని చేస్తుందని తేలింది. అంటే ఎన్నడూ వర్షమే కురవని, అత్యంత వేడి గాలులతో కూడిన ప్రాంతాల్లో కూడా దాని సాయంతో నీటిని తయారు చేసుకోవచ్చన్నమాట. ఎడారుల్లో గాలిలో నీటి అణువులు చాలా తక్కువగా ఉంటాయి. అటోకో రూపొందించిన ఎంవోఎఫ్‌లు రసాయన అయస్కాంతాలు తేమ 10 శాతం మాత్రమే ఉండే అత్యంత పొడి వాతావరణంలో కూడా నీటి అణువులను తమకేసి ఇట్టే ఆకర్షిస్తాయి.

భారత్‌లోనూ...

భారత్‌లో కూడా గాలి నుంచి నీటి తయారీకి అక్వో అనే దేశీయ కంపెనీ అట్మాస్ఫియరిక్ వాటర్ జనరేటర్ల (ఏడబ్ల్యూజీ)ను తయారు చేసింది. ఇవి అధునాతన సంక్షేపణ పరిజ్ఞానం సాయంతో పని చేస్తాయి. అవి గాలిని లోనికి పీల్చుకుంటాయి. అందులోని దుమ్ము, ధూళి వంటివాటిని తొలగించి శీతలీకరణ స్థాయికి చల్లబరిచి నీటిని సేకరిస్తాయి. దాన్ని కార్బన్ ఫిల్టరేషన్, యూవీ స్టెరిలైజేషన్ వంటి పలు దశల్లో శుభ్రపరిచి వినియోగానికి అనువుగా మారుస్తారు. అక్వో ఇప్పటికే మధ్యప్రదేశ్‌లోని హర్దువా మంగ్రా ప్రాంతంలో 1,500 మంది దాహార్తిని తీరుస్తోంది. హల్దియా రిఫైనరీకి ఈ పద్ధతిలో నీటిని సరఫరా కూడా చేస్తోంది. కాకపోతే ఈ విధానంలో నీటి ఉత్పత్తి ఉష్ణోగ్రత, గాల్లో తేమపై ఆధారపడి ఉంటుందని అక్వో వ్యవస్థాపకుడు, సీఈఓ నవ్‌కరణ్ సింగ్ బగ్గా వివరించారు. ఉ సాక్షి, నేషనల్ డెస్క్

..ఆ నేపథ్యమే ప్రేరణ

ప్రొఫెసర్ యాగీది అత్యంత దయనీయమైన నేపథ్యం. ఆయన జోర్డాన్‌లోని శరణార్థి శిబిరాల్లో పెరిగారు. నీటికి తీవ్ర కటకట అక్కడ అత్యంత సాధారణ దృశ్యం. దాంతో పెరిగి పెద్దవాడయ్యే క్రమంలో యాగీ నిత్యం దాహార్తినే చవిచూస్తూ వచ్చారు. తర్వాతి తరాలు తనలా గొంతెండి అల్లాడకుండా ఏదో చేయాలని అప్పుడే నిర్ణయించుకున్నానని చెబుతారాయన. ఆ తపనతోనే రసాయన శాస్త్రంలో విశేషమైన కృషి చేస్తూ వచ్చారు. తన కెరీర్‌ను దానికే అంకితం చేశారు.

ఎన్నెన్ని ఉపయోగాలో...!

యాగీ రూపొందించిన వినూత్న ఎంఓఎఫ్ యంత్రాన్ని ప్రపంచానికి నీటి కొరతను సమూలంగా తీర్చగల వరదాయినిగా చెప్పవచ్చు...దనీటికొరత ఇప్పటికే అతి పెద్ద ప్రపంచ సమస్యల్లో ప్రధానమైనదిగా మారుతోంది. ప్రపంచవ్యాప్తంగా 220 కోట్ల మంది సురక్షిత తాగునీటి సౌకర్యానికి దూరమైనట్టు ఐరాస చెబుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎంఓఎఫ్ యంత్రాలు గేమ్‌చేంజర్లు కాగలవు. ఎందుకంటే గాలిలోని నీటి పరిమాణం ప్రపంచంలోని అన్ని నదుల్లోని నీటి కంటే ఏకంగా ఆరు రెట్ల అధికమని పలు అధ్యయనాలు తేల్చాయి. కనుక గాలి నుంచే నేరుగా నీటిని ఒడిసిపట్టుకోగలిగితే దాహార్తి సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టవచ్చు. పైగా ఈ పద్ధతి ద్వారా అత్యంత స్వచ్ఛమైన నీరు అందుబాటులోకి వస్తుంది. పాతాళాన్ని తాకిన భూగర్భ జలాలపై, వాటర్ ట్యాంకులపై ఆధారపడటం తగ్గిపోతుంది.

## వయసుతో పాటు గుండె లయ తప్పుతోందా?..

# ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు!

వయసు పెరిగేకొద్దీ సాధారణమయ్యే గుండె లయ సమస్య 'ఏట్రియల్ ఫిబ్రిలేషన్'

ఈ సమస్య ఉన్నవారిలో స్ట్రోక్ వచ్చే ప్రమాదం 3 నుంచి 5 రెట్లు అధికం

గుండె దడ, అలసట, ఆయాసం వంటివి దీని ప్రధాన లక్షణాలు

భారత్‌లో సుమారు 79 లక్షల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని అంచనా

లక్షణాలను ముందుగా గుర్తించి చికిత్స తీసుకోవడం అత్యంత ముఖ్యమంటున్న నిపుణులు

వయసు పెరిగే కొద్దీ శరీరంలో అనేక మార్పులు రావడం సహజం. అయితే, కొన్ని మార్పులను సాధారణమైనవిగా భావించి నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. అలాంటి వాటిలో ముఖ్యమైనది గుండె లయకు సంబంధించిన సమస్య అయిన 'ఏట్రియల్ ఫిబ్రిలేషన్' (ఆఫీబఎ). ఇది వయసుతో పాటు సర్వసాధారణంగా కనిపించే సమస్య అయినప్పటికీ, దీనిని వృద్ధాప్యంలో ఒక సాధారణ భాగంగా పరిగణించకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సకాలంలో గుర్తించకపోతే ఇది స్ట్రోక్ వంటి ప్రాణాంతక పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉంది.

ఏమిటీ ఏట్రియల్ ఫిబ్రిలేషన్?

సాధారణంగా మన గుండె ఒక నిర్దిష్టమైన లయతో కొట్టుకుంటుంది. అయితే, ఏట్రియల్ ఫిబ్రిలేషన్ ఉన్నవారిలో గుండె పై గదులైన కర్ణికలలో విద్యుత్ సంకేతాలు అస్తవ్యస్తంగా మారిపోతాయి. దీనివల్ల గుండె వేగంగా, అసాధారణ లయతో కొట్టుకోవడం మొదలవుతుంది. వయసు పెరిగే కొద్దీ ఈ సమస్య బారిన పడే వారి సంఖ్య పెరుగుతోంది. గణాంకాల ప్రకారం 60 ఏళ్ల వయసు వారిలో సుమారు 3 నుంచి 4 శాతం మందిలో ఈ సమస్య కనిపిస్తే, 80 ఏళ్లు వచ్చేసరికి ఇది 8 శాతానికి పెరుగుతుంది. మన దేశంలో దాదాపు 79 లక్షల మంది ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌తో జీవిస్తున్నారని ఒక అంచనా.



వయసుతో పాటు ముప్పు ఎందుకు పెరుగుతుంది?

వయసు పైబడటం వల్ల గుండె నిర్మాణంలో కొన్ని మార్పులు చోటుచేసుకుంటాయి. గుండె కండరాలు గట్టిపడటం, కర్ణికలు సాగడం లేదా వాటి పరిమాణం పెరగడం, గుండె కణజాలంలో మచ్చల వంటి ఫైబ్రోసిస్ ఏర్పడటం వంటి కారణాల వల్ల సాధారణ విద్యుత్ సంకేతాలకు అంతరాయం కలుగుతుంది. ఇది ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌కు దారితీస్తుంది.

లక్షణాలు ఎలా ఉంటాయి?

ఏట్రియల్ ఫిబ్రిలేషన్ లక్షణాలు వ్యక్తిని బట్టి మారుతూ ఉంటాయి. గుండె దడగా అనిపించడం, తీవ్రమైన అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది (ఆయాసం), నిలకడ లేకపోవడం లేదా కళ్లు తిరగడం వంటివి ప్రధాన లక్షణాలు. అయితే, వృద్ధులలో చాలామంది ఈ లక్షణాలను వయసు వల్ల కలిగే నీరసంగా లేదా ఇతర అనారోగ్య సమస్యలుగా పొరబడే అవకాశం ఉంది.

ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే.. కొందరిలో ఎలాంటి లక్షణాలు బయటకు కనిపించకపోవచ్చు. దీనివల్ల సమస్య ఉన్నట్టు తెలియక ప్రమాదం ముదిరిపోతుంది. సాధారణ గుండె లయ ఉన్నవారితో పోలిస్తే, ఏట్రియల్ ఫిబ్రిలేషన్ ఉన్నవారిలో స్ట్రోక్ వచ్చే ప్రమాదం 3 నుంచి 5 రెట్లు ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

**ఇతర ప్రమాద కారకాలు, నివారణ**

వయసుతో పాటు మధుమేహం, దీర్ఘకాలిక అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్), గుండె ధమనుల వ్యాధులు, స్లీప్ అప్నియా (నిద్రలో శ్వాసకు అంతరాయం), అధికంగా మద్యం సేవించడం, ధూమపానం, కొన్నిసార్లు జన్యుపరమైన కారణాలు కూడా ఏట్రియల్ ఫిబ్రిలేషన్ ముప్పును పెంచుతాయి. జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. క్రమం తప్పని వ్యాయామం, రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం, అతిగా మద్యం సేవించకపోవడం వంటివి చాలా అవసరం.

గుండె లయలో ఏదైనా అసాధారణ మార్పును గమనించినా లేదా పైన చెప్పిన లక్షణాలు తరచుగా కనిపిస్తున్నా వెంటనే వైద్యులను సంప్రదించాలి. సాధారణంగా ఈసీజీ (ఎలక్ట్రో కార్డియోగ్రామ్) పరీక్షతో ఈ సమస్యను నిర్ధారిస్తారు. అవసరమైతే, హోల్టర్ మానిటర్ వంటి అధునాతన పరీక్షలు సిఫారసు చేస్తారు. జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌పై అవగాహన పెంచుకోవడం, లక్షణాలను ముందుగా గుర్తించి సరైన చికిత్స తీసుకోవడం ద్వారా తీవ్రమైన పరిణామాలను నివారించవచ్చు.

# చిగురాశలపై పిడుగుపాటు

సమాజంలో ఉండే అసమానతలకూ, అంతరాలకూ చట్టాల ద్వారా, మధ్యవర్తిత్వంతో సహా ఇతరేతర మార్గాల ద్వారా సామరస్యపూర్వకమైన పరిష్కారం సాధించటం రాజ్యం చేయాల్సిన పని. అందుకు రాజ్యాంగం, దాని ద్వారా ఏర్పడే భిన్న వ్యవస్థలు పనిచేస్తుంటాయి. కుటుంబాల్లో తరాల మధ్య తలెత్తే సమస్యలకు కూడా ఆ పరిధిలోనే పరిష్కారాలుంటాయి. ఇతరత్రా సమస్యల మాటేమో గానీ, పెళ్లి విషయంలో మాత్రం అదేం కుదరదంటున్నది గుజరాత్ ప్రభుత్వం. వివాహం గురించి తల్లిదండ్రులకు చెప్పి, వాళ్ల అనుమతి తీసుకోవాలని ఆంక్షలు విధించటానికి సిద్ధపడుతోంది. ఇందుకోసం 2006 నాటి వివాహ నమోదు చట్టాన్ని సవరించదల్చుకున్నట్టు ప్రకటించింది. పరస్పరం ఇష్టపడి పెళ్లాడాలనుకునే జంటలకు ఇప్పటికే అనేకానేక అవాంతరాలు ఎదురవుతున్నాయి. కులాలు, మతాలు, ప్రాంతాలు, ఆర్థిక అసమానతలు అందులో కొన్ని. ఈ గోదాలోకి తాను కూడా జొరబడి గుజరాత్ సర్కారు ఏం సాధించదల్చుకున్నదో అనూహ్యం. ప్రజాస్వామ్యంలో 18 ఏళ్ల వయసు నిండినవారు ఓటేయటానికి, పోటీ చేయటానికి అర్హులు. ప్రభుత్వాలను మార్చవచ్చు. జనం ఆమోదం పొంది ఎన్నికైతే ప్రభుత్వంలో భాగమై విధానాలు రూపొందించవచ్చు. కానీ ఆ వయసువారు తమకు నచ్చిన భాగస్వామిని ఎంచుకోవటానికి వీల్లేదని, అందుకు మరొకరి ఆమోదముద్ర తప్పనిసరని అనటం ఆశ్చర్యకరం. ఇలాంటి తలకిందుల ఆలోచనలు చేయటం గుజరాత్‌తోనే మొదలు కాలేదు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లు ఈ పనే చేశాయి. ఎనిమిదేళ్ల క్రితం కేరళకు చెందిన హదియా అనే యువతి కేసులో... తనకు నచ్చిన జీవితభాగస్వామి ఎవరో నిర్ణయించుకునే స్వేచ్ఛ మైనారిటీ తీరిన ప్రతి ఒక్కరికీ ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆ బంధంలో తల్లిదండ్రులు గానీ, కుల మత పెద్దలు గానీ జోక్యం చేసుకోవడం చెల్లదని చెప్పింది. నచ్చిన జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోవటం రాజ్యాంగం 21వ అధికరణం ద్వారా ప్రసాదించిన జీవించే హక్కులో భాగమని కూడా తెలిపింది. 2021లో అలహాబాద్ హైకోర్టు, కర్ణాటక హైకోర్టులు సైతం ఈ సంగతినే స్పష్టం చేశాయి. గత వారం గుజరాత్ అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘవి వివాహ నమోదు చట్టాన్ని సవరించాలనుకోవటానికి చూపిన కారణాలు హాస్యాస్పదమైనవి. పెళ్లిళ్ల నమోదు నిబంధనల్ని కఠినతరం చేయాలని



వివిధ సామాజిక సంస్థల నాయకుల నుంచి వినతులొచ్చాయట. బాధ్యతాయుతమైన ప్రభుత్వమైతే అది అసాధ్యమని వారికి నచ్చజెప్పాలి. వివాహాల నమోదు చట్టం రాష్ట్రాల పరిధిలోనే ఉంటుంది. దాన్ని సవరించే హక్కు కూడా ఉంటుంది. కానీ అది రాజ్యాంగానికి లోబడి ఉండాలి. అసలు ఇప్పుడు తీసుకురాదల్చుకున్న సవరణల్లో స్పష్టత లేదు. పెళ్లి గురించి తల్లిదండ్రులకు చెప్పారా లేదా అని అడగటం, వారికి చెప్పాలని నిబంధన విధించటం తప్ప వారు అంగీకరించని పక్షంలో చట్టం ఏం చేస్తుందో, పర్యవసానాలెలా ఉంటాయో చెప్పటం లేదు. పెళ్లి నమోదు చేస్తారా లేదా అన్న విషయంలో స్పష్టత ఇవ్వలేదు. ఇది అతి తెలివి. ఏదో రకంగా పెళ్లి సంగతి తల్లిదండ్రుల చెవినబడితే చాలు... ఆ తర్వాత వాళ్లూ వాళ్లూ పడతారని చేతులు దులుపుకోవటం! ఇలాంటి సందర్భాల్లో మన దేశంలో ఏమవుతున్నదో కనబడుతూనే ఉంది.

తమ కులంవాడు కాదని, 'తక్కువ' కులస్థుడని అనుకున్న మరుక్షణం హంతకులుగా మారు తున్న తల్లిదండ్రులు కోకొల్లలు. కనీసం ఇప్పుడైతే కొంత కాలం గడిచాకనో, బిడ్డ పుట్టాకనో ఆవేశం తగ్గించుకుని అక్కున చేర్చుకుంటున్నవారు అక్కడక్కడ కనబడు తున్నారు. ఈ చట్టం కనీసం అందుకు కూడా అవకాశం ఇవ్వదల్చుకున్నట్టు లేదు. కొన్నేళ్ల క్రితం 'లవ్ జిహాద్' మాట తెగ ప్రచారం చేశారు. ప్రేమ పేరిట మతాంతీకరణ జరుగుతున్నదని భూమ్యాకాశాలు ఏకం చేశారు. 'కేరళ ఫైల్స్' చిత్రం దాని ఆధారంగానే నిర్మించారు. కానీ ఆ వంకన మతాంతర వివాహాలను వివాదాస్పదం చేయటం తప్ప సాధించిందేమీ లేదు. రాజకీయపక్షాలు తమ ప్రయోజనాల కోసం ఏమైనా చెబుతాయి. రాజ్యం అలాంటి అంశాల్లో ఆచితూచి వ్యవహరించాలి. ఉన్న సమస్యల్ని పెంచకూడదు. తానే సమస్యగా మారకూడదు.

## కృష్ణా జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ అడ్మిన్ గా కొడమంచిలి చంద్రశేఖర్ నియామకం.

జిల్లా అధ్యక్షుడు అందే శ్రీరామమూర్తి ప్రకటన



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ అడ్మిన్ గా జిల్లా ప్రధాన కార్యదర్శి కొడమంచిలి చంద్రశేఖర్ ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు అందే శ్రీరామమూర్తి ప్రకటించారు.ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన ఈ నిర్ణయాన్ని వెల్లడించారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగా, తాను లేని సమయంలో కార్యాలయ నిర్వహణ, సంస్థాగత కార్యక్రమాలను ఇకపై కొడమంచిలి చంద్రశేఖర్ చూసుకుంటారని, శ్రీరామమూర్తి తెలిపారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు.జిల్లా కోఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలందరూ కొత్త అడ్మిన్ కు సహకరించాలని ఆయన కోరారు.

## కానూరు సత్యనగర్ కాలనీలో దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న గోపు సత్యనారాయణ దంపతులు



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్:దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మచిలీపట్నం మండలం కానూరు పంచాయతీ పరిధిలోని సత్యనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ అమ్మవారి మండపాన్ని కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ దంపతులు దర్శించుకున్నారు.అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన వారు, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. నవరాత్రుల సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోపు ప్రతాప్ నరేష్ కుమార్,గోపు నాగ మహేష్ బాబు, బొలిశెట్టి నాని, గోపు వెంకటరమణ, చిటికినేటి అయ్యప్ప, ఇవన వెంకన్న, ఇవన చిన్న తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

## రాజులపాటి గంగరాజు అకాల మరణానికి నివాళి

కుంచె నాని ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి సభ



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:రాజులపాటి గంగరాజు అకాల మరణానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ శ్రద్ధాంజలి కార్యక్రమానికి కొనకళ్ల బుల్లయ్య, చెరుకూరి కోటేశ్వరరావు, పిన్నంటి ప్రభు, ఎర్రంశెట్టి నారాయణ, నారగాని కిషోర్, బొమ్మగాని బుజ్జి, వేముల మధు, దానయ్య, శ్రీను, పున్నారావు, వేముల సాంబ, గిరి, బాడికి శంకర్, ఎర్రంశెట్టి సుబ్రహ్మణ్యం, బత్తిన దాసు, బొర్రా నాగరాజు తదితరులు విచ్చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గంగరాజు చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## భారత రాష్ట్రపతి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సమీక్ష



గన్నవరం శ్రీ వార్త న్యూస్:ఈ నెల 14, 15 తేదీల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆదివారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఐఎస్‌డబ్ల్యూ, హెచ్‌ఎఫ్‌ఏసీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కే. ఆరిఫ్ హఫీజ్, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఇతర భద్రతా పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులతో కలిసి రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.రాష్ట్రపతి రాక, తిరుగు ప్రయాణ సమయాల్లో విమానాశ్రయంలో రిసెప్షన్, వీడ్కోలు కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లు సమన్వయంతో చేపట్టాలని సూచించారు. రాష్ట్రపతి కార్యాలయ అధికారుల అవసరాలకు అనుగుణంగా గ్రీన్ రూములు, విశ్రాంతి గదులు, రిఫ్రెష్‌మెంట్ల ఏర్పాట్లు చేయాలని, ఆహ్వానితులు, ప్రజాప్రతినిధుల రాకపోకలకు అవసరమైన రవాణా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రాష్ట్రపతి కార్యాలయంతో సమన్వయం చేసుకుని ప్రోటోకాల్ ప్రకారం రెడ్ కార్పెట్, పుష్పగుచ్ఛాలు, సంబంధిత సమాచార పుస్తకాల పంపిణీ, లగేజీ రవాణా ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు.కాన్వాయ్ వాహనాల ఫిట్‌నెస్‌ను ముందుగానే తనిఖీ చేయాలని, అవసరమైన వాహనాలు, డ్రైవర్లను సమకూర్చుకోవాలని సూచించారు. అత్యవసర వైద్య సేవల కోసం ఆసుపత్రి, వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని, రాష్ట్రపతి వైద్యాధికారుల సూచనల మేరకు అవసరమైన



వైద్య ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అగ్నిమాపక పరికరాలు, ఫైర్ టెండర్లను సిద్ధంగా ఉంచి విమానాశ్రయంలోని అగ్నిమాపక వ్యవస్థ పనితీరును పరిశీలించాలని ఆదేశించారు.రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, భద్రతా ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటిస్తూ ఏర్పాట్లను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. భారత రాష్ట్రపతికి ఆహ్వానం, వీడ్కోలు పలికేందుకు వచ్చే ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖుల జాబితా స్పష్టంగా ఉండాలని సూచించారు. ఆయా శాఖల అధికారులకు అప్పగించిన పనులను పూర్తి బాధ్యతతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఏఎస్పీలు వివి నాయుడు, బి సత్యనారాయణ, ఇంటెలిజెన్స్ డి.ఎస్.పి చప్పిడి రాజా,విమానాశ్రయ సిఎస్ఓ కే ధర్మేంద్ర, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ కె లక్ష్మీకాంతరెడ్డి, భద్రతాధికారులు గుమ్మడి నాగబాబు, టి ఆనంద రాజు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సు, అభ్యున్నతి లో ఉద్యోగులు, విద్యావంతులు భాగస్వాములు కావాలి

మహిళలకు నూతన వస్త్రాలు అందజేసిన ఎస్సీఎస్టీ ఉద్యోగుల సంఘం మహిళ అధ్యక్షురాలు సౌమ్య రేఖ











కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్: చదువుకొని ఉద్యోగాలు సంపాదించి ఆర్థికంగా స్థిరపడిన ఉద్యోగులు సమాజ అభివృద్ధి,సంక్షేమం లో భాగస్వాములు కావాలని ఎస్సీఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొకినాల సౌమ్య రేఖ తన పుట్టినరోజు సందర్భంగా స్వగ్రామం తేలప్రోలు లో మహిళలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. వారి సమక్షంలో పుట్టినరోజు వేడుకలను నిరాడంబరంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సురేష్ బాబు మాట్లాడుతూ, ఒక వ్యక్తి ఉన్నత స్థానానికి చేరాలంటే ప్రత్యక్షంగా,పరోక్షంగా సమాజం యొక్క సహకారం తప్పకుండా ఉంటుందన్నారు.ఆ సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వటం ఉద్యోగుల కనీస బాధ్యత గా భావించాలన్నారు.ఉద్యోగుల్లో ఈ భావం కోసమే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నిరంతరం కోరుకొన్నారన్నారు. సామాజిక సమానత్వం కేవలం ప్రభుత్వాల వల్ల మాత్రమే సాధ్యం కాదని, సమాజంలో ఎదిగిన వారు వెనకబడిన వారికి చేయూతనిచ్చినప్పుడే నిజమైన సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని సురేష్ బాబు స్పష్టం చేశారు. చదువుకున్న వారు తమ జ్ఞానం,సంపాదన, సమయంలో కొంత భాగాన్ని అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం కేటాయించాలన్నారు.సౌమ్య రేఖ స్టాఫ్ నర్స్ గా నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ,ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తున్నారన్నారు.తన ప్రతి పుట్టినరోజును నిరుపేదలకు చేయూతనిచ్చే రోజుగా జరుపుకుంటున్న సౌమ్య రేఖ స్ఫూర్తిదాయకురాలని కొనియాడారు.ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి వివరాలు పూలమాలలతో నివాళులర్పించారు.ఎన్ హెచ్ ఎమ్ పి అధికారి శాస్త్రి,యూ పిహెచ్ సి జేఏసి చైర్మన్ ప్రవీణ్,కనక రాజు,సుధాకర్ మాస్టర్ లు సౌమ్య రేఖ ను సన్మానించారు.ఉపాధ్యాయురాలు విజయ స్వప్న అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సౌమ్య రేఖ తల్లిదండ్రులు సువర్ణ రాజు,నిర్మల,విశ్రాంత ఉపాధ్యాయురాలు విజయ రత్నాకరం,ఆశా వర్కర్లు,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజులపాటి గంగరాజు కు శ్రద్ధాంజలి ఘటించిన కొనకళ్ళ బ్రదర్స్ పుర ప్రముఖులు



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:కొనకళ్ళ సోదరుల ఆడపడుచు అల్లుడు రాజులపాటి గంగరాజు ఇటీవల స్వర్గస్తులైన విషయంవిధితమే వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించినకొనకళ్ళ నారాయణరావుకొనకళ్ళ జగన్నాథరావు బుల్లయ్య ,బత్తిన దాసు కొనకళ్ళ నాగరాజు,గడ్డం రాజు ,కోస్తా మురళి, చెన్నుపాటి నారాయ, దేవనూరి వీరబాబుజాన్ రాఘవేంద్రరావు సీతారామయ్య వేముల బుజ్జి నగర ప్రముఖులు పాల్గొని,చిత్రపటానికి పూలమాలను వేసిఘనంగా నివాళులర్పించారు అనంతరం వక్తలు మాట్లాడుతూ,వారు సమాజానికి చేసిన సేవలను కొనియాడుతూ వారి లేని లోటు తీర్చనిదని పేర్కొని వారికి సద్గతులు ప్రాప్తించాలని ఆ దేవ దేవుని కోరారు.

## వేమవరం కొండాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్:గుడ్లవల్లేరు మండలం వేమవరం శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అమ్మవారిని దర్శించుకున్నారు.అక్టోబర్ 11 నుండి 20 వరకు అత్యంత వైభవంగా జరగనున్న ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థాన చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ముఖ్య అర్చకులు సంతోష్ శర్మ స్వాగతం పలికి విశేష పూజలు చేయించారు. శేష వస్త్రం, చిత్రపటం, ప్రసాదం అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ విషయాన్ని ఆలయ ఈవో ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# వేమవరం కొండాలమ్మ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

కలశ స్థాపన చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్:కృష్ణాజిల్లాలో ప్రసిద్ధి చెందిన గుడ్లవల్లేరు మండలం వేమవరం శ్రీ కొండాలమ్మ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కలశ స్థాపనతో అత్యంత వైభవంగా ప్రారంభించారు.ఆదివారం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే రాముకు దేవాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల మండలి ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, అమ్మవారి





దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, గుడివాడ అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధిలో అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని ప్రార్థించారు.అనంతరం సీజీఎఫ్ నిధులతో నిర్మించిన కాలక్షేప మండప భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఆలయ చైర్మన్ ఈడే మోహన్, ఈవో ఆకుల కొండలరావు, టీడీపీ నాయకులు పోలవరపు వెంకటరావు, కొడాలి రామరాజు, చేకూరు జగన్మోహన్ రావు తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001